




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 163 | ది. 31-8-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 163 | Date : 31-8-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |


## నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పని చేసిన సురవరం

### - ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి





**హైదరాబాద్,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పని చేసిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి పేరు చరిత్రలో శాశ్వతంగా ఉండే విధంగా రాష్ట్ర మంత్రి మండలిలో చర్చించి ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. శనివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. "సిద్ధాంతాలు చెప్పడమే కాదు. నమ్మిన సిద్ధాంతం కోసం 65 సంవత్సరాలు నిబద్ధతతో జీవించడం ద్వారా సురవరం గారికి ఆ గౌరవం దక్కింది. వారు ఏ జెండాను మోశారో, ఏ జెండా మోయడం గొప్పగా భావించారో.. చివరి శ్వాస తర్వాత కూడా ఆ జెండా నీడనే విశ్రమించడం అత్యంత అరుదు. అన్నారు. ప్రజలతో గుర్తింపబడిన మహనీయుల పేర్లు ఈ రాష్ట్రంలో శాశ్వతంగా నిలవాలి. అందుకే తెలుగు విశ్వ విద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు, కోఠీ మహిళా విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును

- 2లో

## అమరావతి ప్రాపర్టీ షో 2025 బ్రోచర్ ఆవిష్కరించిన రామ్మోహన్ నాయుడు

### -భవిష్యత్ పెట్టుబడి కేంద్రంగా అమరావతి




**న్యూఢిల్లీ, ఆగష్టు 30 (వార్తాప్రభ) :** ప్రతిష్టాత్మకంగా న్యూఢిల్లీలో ప్రారంభమైన 17వ నారెడ్కో జాతీయ సదస్సు లో శనివారం అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ 2025 బ్రోచర్ ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ఆవిష్కరించారు. అమరావతిని భవిష్యత్‌లో రియల్ ఎస్టేట్, మౌలిక సదుపాయాల ముఖ్య కేంద్రంగా ప్రదర్శించడానికి ఈ ఫెస్టివల్ ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, అమరావతి భారత అభివృద్ధి చరిత్రలో కీలక పాత్ర పోషించబోతోందని, ఈ ఫెస్టివల్ ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారులను ప్రపంచ స్థాయి భాగస్వాములతో కలిపే వేదికగా మారుతుందని పేర్కొన్నారు. ఆధునిక పట్టణ రూపకల్పన, స్మార్ట్ మౌలిక వసతులు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలతో అమరావతి ఆదర్శ రాజధానిగా రూపుదిద్దుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. రియల్ ఎస్టేట్ నిపుణులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ 2025లో నివాస, వాణిజ్య ప్రాజెక్టులతో పాటు ప్రభుత్వ దూరదృష్టి, పెట్టుబడి సౌహార్ద విధానాలు, సమగ్ర టౌన్‌షిప్ ప్రణాళికలు ప్రదర్శించబడతాయని తెలిపారు. దేశం నలుమూలల నుంచే కాక విదేశాల నుంచి కూడా పెట్టుబడిదారులు, అభివృద్ధిదారులు, ఎన్‌ఆర్‌ఐలు, విధాన నిర్ణేతలు హాజరవుతారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గోతు సిరీష, ఏపీ సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ జి. సూర్య ప్రవీణ్, హెచ్‌ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, నారెడ్కో జాతీయ అధ్యక్షుడు జి. హరిబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు జి. చక్రధర్, సెంట్రల్ జోన్ అధ్యక్షుడు సందీప్ మండవ, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ పారుచూరి తదితరులు హాజరయ్యారు.

# రాయలసీమకు నీళ్లు వస్తే వైసీపీకి జీర్ణం కాదు

## కుప్పం బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- నాటకాలు ఆడడం వైసీపీకి అలవాటు... నీళ్లు తేవడం ఎన్డీఏకు అలవాటు
- కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు
- కృష్ణమ్మను కుప్పానికి తెచ్చాను... మాట నిలబెట్టుకున్నాను
- రప్పా రప్పా రాజకీయాలంటే ఏంటో... పులివెందుల ప్రజలు వైసీపీకి చూపారు
- పోలవరం-బనకచర్లతో కరవు శాశ్వతంగా దూరం
- నదుల అనుసంధానంతో కలిగే లాభాలను తెలంగాణ నేతలు అర్థం చేసుకోవాలి
- స్త్రీ శక్తితో ఆటో డ్రైవర్లకు ఇబ్బంది ఉండదు... వారినీ ఆదుకుంటాం
- 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటా
- పరమసముద్రం చెరువు వద్ద కృష్ణమ్మకు సీఎం జలహారతి
- 2014-19 మధ్య కాలం నాటి అసెంబ్లీలో జరిగిన చర్చ వీడియోను సభలో ప్రదర్శించిన సీఎం చంద్రబాబు





**కుప్పం, ఆగష్టు 30 (వార్తాప్రభ) :** "రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకున్నాం... అన్ని రంగాల్లోనూ సీమను అభివృద్ధి చేసేలా మా దగ్గర ప్రణాళికలున్నాయి. దీంట్లో భాగంగానే రాయలసీమకు హంద్రీ-నీవా కాల్వల విస్తరణ ద్వారా కుప్పం చిట్ట చివరి భూములకు నీటిని అందించాం. రాయలసీమకు నీళ్లు వస్తే వైసీపీకి జీర్ణం కాదు. వైసీపీకి నాటకాలు ఆడడం అలవాటు... ఎన్డీఏకు నీళ్లు తేవడం అలవాటు." అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద కృష్ణమ్మకు సీఎం చంద్రబాబు జలహారతి ఇచ్చారు. హంద్రీ-నీవా కాల్వల విస్తరణ ద్వారా కృష్ణా జలాలు కుప్పం చివరి భూములకు చేరాయి. శ్రీశైలం నుంచి 738 కిలో మీటర్లు ప్రయాణించి కృష్ణమ్మ కుప్పానికి చేరుకుంది. దీంతో కుప్పం ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. ఈ సందర్భంగా కుప్పంలో పర్యటించిన చంద్రబాబు తన నివాసం నుంచి కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్దకు ఆర్టీసీ బస్సులో మహిళలు, రైతులతో కలిసి చేరుకుని జలహారతి ఇచ్చారు. సంప్రదాయ పద్ధతిలో పంచెకట్టుకుని కృష్ణమ్మకు జలహారతి అందించారు. వేద మంత్రోచ్చారణల మధ్య కృష్ణమ్మకు పసుపు, కుంకమ సమర్పించి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా పరమసముద్రంచెరువు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ముఖ్యమంత్రి మాట్లాడు తూ... 'నన్ను 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన నా కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు తీసుకురావడంతో నా జన్మ ధన్యమై ంది. నా సంకల్పం నెరవేరింది. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. కృష్ణా పుష్కరాలు 2028లో వస్తుంటే కుప్పానికి మాత్రం రెండేళ్లు ముందే వచ్చాయి. కుప్పం ప్రజలు నన్ను ఇంటి బిడ్డగా ఆదరించారు. వారికి నేను ఏం చేసినా తక్కువే' అని చంద్రబాబు అన్నారు.

**ఎన్టీఆర్ సంకల్పాన్ని నెరవేర్చాం..** "ఆనాడు ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజ్ నిర్మాణంతో కాటన్ దొర... కృష్ణా, గోదావరి జిల్లాల పరిస్థితి మార్చేశాడు. అందుకే కాటన్ దొరను అక్కడి ప్రజలు ఆరాధిస్తారు. అలాగే ఎన్టీఆర్ కృష్ణా మిగులు జలాలు సీమకు తేవాలని సంకల్పం చేశారు. సీమను సస్యశ్యామలం చేయాలని కలలు కన్నారు. సీమలో పశువులను బతికించుకోవడానికి రైళ్లలో నీళ్లను తెప్పించిన పరిస్థితి నాడు ఉండేది. వేరుశనగ పంట వేస్తే కనీసం విత్తనాల ఖర్చు కూడా వచ్చేది కాదు. సీమలో ఇలాంటి పరిస్థితిని మార్చాలనే సంకల్పంతో 1999లో హంద్రీనీవాను నేనే ప్రారంభించాను.' 2025 నాటికి పరమసముద్రానికి కృష్ణా జలాలు తెచ్చామని సీఎం చంద్రబాబు అన్నారు. 'శ్రీశైలం మల్లన్న పాదాల చెంత నుంచి కుప్పం మల్లన్న వద్దకు కృష్ణా జలాలను తెచ్చాం. గంగమ్మ కరుణించింది... కృష్ణమ్మ తరలి వచ్చింది. 2014-19 మధ్య సీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై రూ.12,441 కోట్లు ఖర్చు పెట్టాం. వైసీపీ కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. ఎన్నికల ముందు గేట్లతో సెట్టింగులు వేసి డ్రామాలాడారు. నీళ్లు కూడా బయట నుంచి తెచ్చి వదిలారు. వారు విమానం ఎక్కేలోగానే ఆ నీరు ఇంకిపోయింది. అబద్ధాలు చెప్పడంలో వైసీపీ దిట్ట. అసాధ్యాలు సుసాధ్యం చేయడంలో ఎన్డీఏ దిట్ట. నేను వెళ్లేలోగా నీరు ఇంకిపోతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రతి చెరువుకు నీరిచ్చే బాధ్యత నాది." అని సీఎం హామీ ఇచ్చారు.

**టీడీపీకి నీటి విలువ తెలుసు..** "నీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం. వైసీపీ లాంటి పార్టీలకు నీటి విలువ, రైతు సమస్యలు ఎప్పటికీ తెలియవు. 100 రోజుల కార్యాచరణ లక్ష్యంతో రూ.3,850 కోట్లు మంజూరు చేశాం. కాల్వలు వెడల్పు చేశాం. నాలుగు నెలల్లో 40 టీఎంసీల నీరు తెచ్చాం. పది రిజర్వాయర్లను నింపాం. చెరువులను నింపుతున్నాం. సీమ జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతుంది. పరిశ్రమలకు కూడా నీరు లభిస్తుంది. వచ్చే ఏడాదికి చిత్తూరు చివరి భూములకు కూడా నీరందిస్తాం. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది.

## కోదండరామ్, అజాహరుద్దీన్ కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలు

### -జూబ్లీహిల్స్ బై పోల్ వేళ రేవంత్ మార్క్ గేమ్..!!




**హైదరాబాద్,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** సీఎం రేవంత్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. జూబ్లీహిల్స్ బై పోల్ వేళ వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. సుప్రీంతీర్పుతో ఎమ్మెల్సీగా అవకాశం కోల్పోయిన ప్రొఫెసర్ కోదండరామ్ కు తిరిగి పదవి ఖరారు చేసారు. అదే విధంగా జూబ్లీహిల్స్ బై పోల్ లో తానే కాంగ్రెస్ అభ్యర్ధి అని ప్రచారం చేసుకుంటున్న అజాహరుద్దీన్ కు షాక్ ఇచ్చారు. ఆయనకు పోటీ లేకుండానే చట్ట సభలకు పంపే అవకాశం కల్పించారు. దీని ద్వారా జూబ్లీహిల్స్ లో రేవంత్ తన మార్క్ వ్యూహాలు అమలుకు సిద్దం అయ్యారు. తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత నాటి ఒప్పందంలో భాగంగా ప్రొఫెసర్ కోదండరామ్ కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. ఆయనతో పాటుగా అమీర్ అలీ ఖాన్ ను ఎమ్మెల్సీలుగా ఎంపిక చేసారు. దీని పైన అప్పటికే గవర్నర్ కోటాకు సిఫారసు అయిన బీఆర్ఎస్ అభ్యర్ధులు న్యాయ పోరాటం చేసారు. తాజాగా సుప్రీంకోర్టు తీర్పుతో కోదండ రామ్, అలీ ఖాన్ ఎమ్మెల్సీలుగా అవకాశం కోల్పోయారు. దీంతో, కోదండరామ్ కు తిరిగి ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తానని రేవంత్ తాజాగా ఉస్మానియా యూనివర్సిటీ సభలో ప్రకటించారు. ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశంలో తిరిగి గవర్నర్ కోటాలోనే ప్రొఫెసర్ కోదండరామ్ ను ఎమ్మెల్సీగా సిఫారసు చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసారు. కాగా, రెండో ఎమ్మెల్సీ విషయంలో రేవంత్ మార్క్ నిర్ణయం జరిగింది. అలీ ఖాన్ స్థానంలో అనూహ్యంగా అజాహరుద్దీన్ ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేసారు. జూబ్లీహిల్స్ బై పోల్ లో తానే కాంగ్రెస్ అభ్యర్ధిగా పోటీ చేస్తానని అజార్ చెబుతూ వచ్చారు. ప్రచారం ప్రారంభించారు. అయితే, తాజా ఢిల్లీ పర్యటనలో బై పోల్ లో గెలవాలంటే మైనార్టీ అభ్యర్ధి కాకుండా.. బీసీ అభ్యర్ధిని ఎంపిక చేయాల్సి ఉందని రేవంత్ పార్టీ అధినాయకత్వానికి వివరించారు. దీంతో... అజార్ కు పోటీ లేకుండానే చట్ట సభకు ఎంపిక చేసారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ లో బీసీ అభ్యర్ధిని అధికారికంగా కాంగ్రెస్ ప్రకటించే అవకాశం కనిపిస్తోంది.

## 2019 ఎన్నికల్లో ఓడిపోయినందుకు హ్యాపీగా ఉంది.

### -ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు



**విశాఖపట్నం,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** తనకు 21 ఏండ్లు ఉన్నప్పుడే రాజకీయ ఆలోచనలు మొదలుపెట్టానని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తెలిపారు. అప్పుడే కమ్యూనిజం చదివానని పేర్కొన్నారు. విశాఖపట్నంలో జరుగుతున్న సేనతో సేనాని కార్యక్రమంలో జన సైనికులు, వీర మహిళలతో శనివారం నాడు పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 2019 ఎన్నికలో ఓడిపోయినందుకు ఆనందంగా ఫీలయ్యానని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2019లో ఓడిపోయినప్పుడు అందరూ నవ్వుతారని ముందే తెలుసని పవన్ కల్యాణ్ తెలిపారు. కష్టాలు ఎలా ఉంటాయో భగవంతుడు తనకు చూపించాడని అన్నారు. ఓడిపోయిన తర్వాత మిగతావారిని ట్రాక్‌లో పెట్టేందుకు చాలా కష్టపడ్డానని చెప్పారు. అవమానాలు పడేవాడు, ఆశలు గుండెనిండా నింపుకున్న వాడు ముందుకు వెళ్లలేడని.. ఆశయాలు గుండెల్లో నింపుకుంటేనే ముందుకెళ్తారని అన్నారు. గత ప్రభుత్వం డబ్బులు పోగేసుకుంటే.. తాను మాటలు పోగేసుకుంటున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. చూడ్డానికి నేను మీకు దూరంగా ఉన్నా.. జనసేన పార్టీలో భావజాలం మన అందర్నీ దగ్గర చేసిందని జనసైనికులు, వీరమహిళలతో పవన్ కల్యాణ్ అన్నారు.

**పార్టీని నిలబెట్టేందుకే సినిమాలు చేస్తున్నా..** జనం కోసం జనసేన నిరంతరం నిలబడుతుందని పవన్ కల్యాణ్ తెలిపారు. వచ్చే ఆవిర్భావ సభ నాటికి సంస్థాగత సైన్యం సిద్ధమవుతుందని పేర్కొన్నారు. పార్టీని నిలబెట్టేందుకే సినిమాలు చేస్తున్నానని వెల్లడించారు. సినిమాల వల్లే తాను ఇంతమందికి చేరువయ్యాయని చెప్పారు. అక్టోబర్ నుంచి పార్టీ కేడర్‌తో సమావేశమవుతానని తెలిపారు. తనకు కులం, మతంతో సంబంధం లేదని వ్యాఖ్యానించారు.

## సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు

### -తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు



**హైదరాబాద్, ఆగష్టు 30 (వార్తాప్రభ) :** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇవాళ భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు, ఇటీవలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. మరోవైపు సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.






## ఆంధ్రప్రదేశ్ బార్ పాలసీ 2025 -28

### -డ్రా ఆఫ్ లాట్స్ ద్వారా 466 బార్ల కేటాయింపు

**అమరావతి,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త బార్ పాలసీ 2025%-%28 ప్రకారం 466 బార్లకు (388 ఓపెన్ ం 78 రిజర్వ్డ్) డ్రా ఆఫ్ లాట్స్ శనివారం ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తయి, ఎంపికైన వారికి సమాచారం అందించబడింది. అయితే 37 ఓపెన్ బార్లు, 3 రిజర్వ్ బార్లకు నాలుగు కన్నా తక్కువ దరఖాస్తులు మాత్రమే రావడంతో, వీటికి దరఖాస్తుల గడువును సెప్టెంబర్ 1, 2025 సాయంత్రం 6 గంటల వరకు పొడిగించారు. ఈ బార్లకు డ్రా ఆఫ్ లాట్స్ సెప్టెంబర్ 2, 2025 ఉదయం 8 గంటలకు నిర్వహించనున్నారు. దరఖాస్తులు రాని బార్లకు తిరిగి ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే బార్ పాలసీని ప్రకటించి, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 924 బార్లను కేటాయించింది. అందులో ఓపెన్ కేటగిరీకి 840, రిజర్వ్ కేటగిరీ (గీత్ కులాలకు)కి 84 బార్లు కేటాయించారు. బార్ల కేటాయింపును పారదర్శకత కోసం లాటరీ విధానం ద్వారానే చేపడుతున్నారు.

## రూ.2.35 కోట్ల కరెన్సీతో గణనాథుడికి ప్రత్యేక అలంకరణ



**మంగళగిరి,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేశ వ్యాప్తంగా కొలువైన గణనాథుడు పూజలు అందుకుంటున్నాడు. పలువురు తమ అభిరుచికి తగినట్లుగా ఏర్పాటు చేసిన మండపాలతో పాటు విభిన్న రూపాల్లో గణపతులను పూజిస్తున్నారు. ఈ కోవలోనే గుంటూరు జిల్లా మంగళగిరిలో కొలువైన పార్వతీ పుత్రుడు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాడు. వివరాల్లోకి వెళితే... గుంటూరు జిల్లా మంగళగిరి మెయిన్ బజారులోని కస్తూరి కంగన్ హాల్ ఎదుట ఆర్యవైశ్య ప్రముఖులు సంకా బాలాజీ గుప్తా బ్రదర్స్ ఆధ్వర్యంలో వ్యాపార ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘాలు, మహిళా సంఘాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. గణపతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారిని రూ.2.35 కోట్ల కరెన్సీతో ప్రత్యేకంగా అలంకరించారు. దీంతో భక్తులు గణనాథుడిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

# అలరించిన కూచిపూడి నాట్య కళాకారుడు దిలీప్ ప్రదర్శన





**శేరిలింగంపల్లి,ఆగష్టు 30 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం చెన్నై నుండి విచ్చేసిన కూచిపూడి నాట్య కళాకారుడు దిలీప్ తన ప్రదర్శనలో శివ స్తుతి,రాధికా కృష్ణ అష్టపది,ఆనంద తాండవం అంశాలను ప్రదర్శించి మెప్పించారు.మానస స్కూల్ అఫ్ డాన్స్ గురు కుమారి ప్రణవి తుమ్మాటి శిష్య బృందం కూచిపూడి ప్రదర్శనలో అంబపరకు,వినాయక కౌతం, గణేశా ప్పరత్నం,మూషిక వాహన,బ్రహ్మాంజలి, ముద్దుగారేయ్ యశోద,ఇదిగో భద్రాద్రి,ప్లేట్ పై నృత్యం,కుండపై నృత్యం,కృష్ణ శబ్దం అంశాలను రెయాన్స్,నాగ మానస,సహస్ర, పూర్వీక,సాయి అధ్య,గాయత్రీ, చక్రికా,హిమబిందు,దీపాంవిత, రిషిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి

## సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, పాత అంజనాపురం గ్రామపంచాయతీ లోని ఆదివాసి గిరిజనుల ఉన్న గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని మాస్ లైన్ లో భాగంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ అధికారులు కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత అంజనాపురం గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని మంచినీళ్ళ కోసం ఆదివాసి గిరిజనులు కిలోమీటర్ దూరం పోవాల్సి వస్తుందని మండలానికి కూత వేటి దూరంలో ఉన్న ఆదివాసి గిరిజనులకు మంచినీటి సమస్య పరిష్కరించాలని పాత అంజనాపురం గ్రామంలో సిపిఎం పార్టీ నాయకులు అందరం పరిశీలించామని తెలిపారు గ్రామంలో దోమలు సైర వ్యహారం చేస్తున్నాయని బీసింగ్ పౌడర్ చల్లాలని ఈ సమస్యల పరిష్కరించుకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాట ఉధృతం చేస్తామని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సభ్యులు కాట్రాల తిరుపతిరావు బచ్చలకూర శ్రీనివాస్ బాలు వెంకటేశ్వర్లు సోలం నారదమ్మ బత్తుల కళావతి తదితరులు పాల్గొన్నారు

# డిస్ట్రిక్ట్ మెడికల్ , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపిరెడ్డి శోభా రాణి కి ఘనంగా వీడ్కోలు



**మల్కాజ్ గిరి, ఆగస్టు 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ %ఌ% హెల్త్ ఆఫీసర్గా పనిచేసిన డాక్టర్ గోపిరెడ్డి శోభా రాణి శనివారం ప్రభుత్వ సేవ నుండి రిటైర్ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి ఆధ్వర్యంలో ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అంతయ్యపల్లి సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం సమావేశ మందిరంలో జరిగింది. వీడ్కోలు సభలో మాట్లాడిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి, డాక్టర్ గోపిరెడ్డి శోభా రాణి, ఆమె భర్తను పూలమాల, శాలువాతో సన్మానించారు. మల్కాజిగిరి డివిజన్లో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు, పరివేక్షణ చేయడంలో డా శోభా రాణికి విశేష కీర్తి దక్కిందని పేర్కొన్నారు.దాదాపు 25 సంవత్సరాల పాటు వైద్య, ఆరోగ్యశాఖలో వివిధ హోదాల్లో సేవలందించి, సివిల్ అసిస్టెంట్ సర్జన్గా ప్రారంభించి చివరకు డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ హోదా వరకు ఎదిగారని గుర్తు చేశారు.దక్షతా శిక్షణలో నైపుణ్యం, అధికారుల%–%సిబ్బంది మార్గదర్శకత్వం వలన, దాదాపు ప్రతి వైద్యాధికారి, నర్సింగ్ సిబ్బంది ఆమె శిక్షణలో భాగం అయ్యారని, వైద్య రంగంలో శిక్షణ మరియు సేవా ప్రామాణికతకు ఒక గొప్ప వారసత్వాన్ని విడిచిపెట్టి వెళ్తున్నారని ప్రసంగించారు. ఆమె విశేష సేవలకు గుర్తింపుగా హైదరాబాద్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ఉత్తమ వైద్య అధికారి అవార్డు, రూ. 50,000 నగదు బహుమతి అందుకున్నారు. అంతే కాకుండా, ఉత్తమ డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ %ఌ% హెల్త్ ఆఫీసర్ అవార్డును రెండుసార్లు అందుకున్నారు అని గుర్తు చేశారు. అధికారులు, సిబ్బంది ఆమెను సన్మానించి, రిటైర్మెంట్ అనంతర జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ %ఌ% హెల్త్ ఆఫీసర్ కీసరా డివిజన్ డాక్టర్ సత్యవతి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ మల్లేశ్వరి, డాక్టర్ గీత, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ వినోద్, డాక్టర్ కౌశిక్, ఆఫీస్ సూపరింటెండెంట్ మొహమ్మద్ సలీమ్, మంజులా రెడ్డి (ఎన్హెచ్ఎం) తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలి

## గణనాథుడికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వేడుకోలు



**శేరిలింగంపల్లి,ఆగష్టు 30 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి ఎస్ జి టవర్స్,బృందావనం కాలనీ,ఆదర్శ నగర్ కమిటీ హాల్,రాజీవ్ గృహకల్ప, రైల్ విహార్ మరియు తదితర కాలనీలలో వినాయక మండపంలో ప్రతిష్టించిన తేజోమయ కాంతులతో వెలుగొందుతున్న గణనాథున్ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని భక్తి శ్రద్దలతో గణనాదులని దర్శించుకుని సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములను స్వీకరించి స్వామి కృపాకటాక్షాలకు పాత్రులైనారు.ఈ సందర్బంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో సిరిసంపదలను కలిగి ఉండాలని ఆకాంక్షిస్తూ ఎల్లవేళలా ఆ గణనాధుని ఆశీస్సులు కలిగి ఉండేలా ప్రార్ధించినట్లుగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,మాజీ కౌన్సిలర్ సోమదాస్,సీనియర్ నాయకులు లక్ష్మి నారాయణ గౌడ్,ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,ఎస్ జి టవర్స్ కమిటీ బొబ్బిలి రాజు యాదవ్, సుజిత్,సుభాష్ రాథోడ్,నిరంజన్,రవి,వెంకటేష్ ముదిరాజ్,చందు, సత్యనారాయణ, సుజిత్,రఘు చారీ,వినయ్ గౌడ్,అవినాష్,సాయి,రేవంత్,మహిళలు స్వరూప,సత్యవతి,లక్ష్మి,ఆయా కాలనీల వినాయక మండప కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



## అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కే.యం. ప్రతాప్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 30 (వార్తాప్రభ) :** శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని, కుత్బుల్లాపూర్ గ్రామంలో, రాజీవ్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి శనివారం ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ... శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్యాలు అష్టై ఐశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నక్క ప్రకాష్, సత్ గ్యాన్ హై స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం,ఉప్పల భాస్కర్, ఏనుగుల కృష్ణ, ముస్తఫా,నక్క నాగరాజ్, నక్క ఫణీంద్ర, సునీల్, గౌరీష్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# హిందువులందరిని ఏకతాటి మీద తీసుకొచ్చిన ఉత్సవం "వినాయక చవితి"

## విగ్నేశ్వరుని కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండాలి







**శేరిలింగంపల్లి,ఆగష్టు 30 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హాఫీజ్ పేట్ గ్రామం లోని భూలక్ష్మి అమ్మ గుడి ప్రాంగణం లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదాన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని కరుణా కటాక్షం ప్రజలపై తప్పక ఉంటుందన్నారు.ఆ గణనాథుడు ప్రతి మనిషి అజ్ఞానాన్ని తొలగించి మంచి జ్ఞానాన్ని ప్రసాదించాలని కోరారు. హిందూ బంధువులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చిన ఉత్సవం వినాయక చవితి అన్నారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్,వెంకటేష్ గౌడ్,శ్రీను గౌడ్,నరేందర్ గౌడ్,శేఖర్ గౌడ్,కిట్టు ముదిరాజ్,రామకృష్ణ గౌడ్,సాయి గౌడ్,పాండు ముదిరాజ్,ఎం.రాజు,భాస్కర్,సంతోష్,గణేష్ కమిటీ సభ్యులు,స్థానిక నేతలు, భక్తులు,బస్తీ వాసులు,మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాల దశాదిశ మార్చనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

- రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అస్థిర పరచాలనే బీఆర్ఎస్,
- బిజేపి కుట్రలను తిప్పికొట్టాలి
- ప్రజా ప్రభుత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్ :ఆగస్టు 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)** రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అస్థిర పర్చాలనే బీ.ఆర్.ఎస్ బిజేపి కుట్రలను తిప్పికొట్టాలనీ మంత్రి తుమ్మల కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం షేక్ పేట లో సీసీ రోడ్ ఓపెన్ జిమ్ ఇందిరాగాంధీ కమ్యూనిటీ హాల్ కు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తో కలసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూజూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్ర రాజకీయాల దశదిశ మార్చబోతుందని ,రేవంత్ ప్రభుత్వాన్ని అస్థిర పరచడానికి బీఆర్ఎస్ , బిజేపి జెండాలు పక్కన పెట్టీ రెండు పార్టీలు ఏకమై కాంగ్రెస్ పార్టీనీ ఓడించాలనీ పన్నే కుయుక్తులను ఓడించి ప్రజా ప్రభుత్వాన్ని జూబ్లీ హిల్స్ ఓటర్లు ఆశీర్వదించాలని మంత్రి తుమ్మల కోరారు.అబివృద్ధి సంక్షేమ పథకాలతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం చక్కని పాలన చేస్తుంటే రాజకీయ స్వార్థంతో బీ ఆర్ ఎస్...బిజేపి ఉప ఎన్నికల బరిలో ప్రలోబాలతోకులాల కుంపట్లు పెట్టీ గెలవాలనే కుట్రలను వివేకవంతమైన చైతన్యవంత మైన జూబ్లీ హిల్స్ ఓటర్లు కాంగ్రెస్ పార్టీనీ గెలిపించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని , జూబ్లీ హిల్స్ ఓటర్లు తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారనుందని తెలిపారు.కాంగ్రెస్ శ్రేణులు వర్గ విబేధాలు పక్కన పెట్టీ పార్టీ గెలుపుకు కృషి చేయాలని,కష్టపడ్డ వారికి పార్టీలో ప్రాధాన్యం ఉంటుందని మంత్రి తుమ్మల శ్రేణుల్లో జోష్ నింపారు.

# మాజీ ఎంపీటీసీ కూసాని వీరభద్రం ను పరామర్శించిన : వనమా రాఘవ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)** చుంచుపల్లి,ఇటీవల అస్వస్థతకు గురైన బాబు క్యాంప్ మాజీ ఎంపీటీసీ కూసాని వీరభద్రం ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, అంబుల వేణు,బొమ్మిడి రమాకాంత్, బంధుగుల శ్రీధర్, బీ శీను, శివ ,తలుగు అశోక్, హైమత్, కరాటే శీను, నాగబాబు, దూడల కిరణ్, జావిద్, పిల్లి కుమార్, ఇర్ఫాన్, అమరేందర్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 20శాతం రిజర్వేషన్ కేటాయించండి

## డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యకు వినతిపత్రం అందించిన ఐవైసి అధ్యక్షులు చీకటి కార్తీక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులుకు 20 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతు డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యకు యువజన కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తన బృందంతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ మాట్లాడుతూ ఎన్నికలు ఏవైనా సరే పార్టీ ఇచ్చే పిలుపును అందుకుని అనేక కార్యక్రమాలు, ఆందోళనలు చేయడమే కాక ప్రతి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల కోసం, పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థుల గెలుపు కోసం యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు చేకూర్చే విధంగా కృషి చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు 20 శాతం సీట్లను యూత్ కాంగ్రెస్ శ్రేణులకు కేటాయించి యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికై ప్రజలకు సేవచేసి అవకాశం కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన పొదెం వీరయ్య ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు యెడారి ప్రదీప్, గుంపుల రవితేజ, సూరపురెడ్డి తరుణ్ రెడ్డి, పాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శులు గులాం మతిన్, కసనబోయిన రామ్మూర్తి, మండలం అధ్యక్షులు శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

## బిఆర్ఎస్ నాయకులు...




**కుత్బుల్లాపూర్ ఆగస్టు 30 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 – జగదిరిగుట్ట డివిజన్ పాపిరెడ్డి నగర్ కు చెందిన వనసర్ల గంగా లక్ష్మి భర్త వెంకట రామన్ (45), అంజయ్య నగర్ కు చెందిన క్రిష్ణ బిట్టు తండ్రి బాలరాజు (17), 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ గిరి నగర్ కు చెందిన అఫ్రీన్ బేగం భర్త మీర్జా కుదుస్ బెగ్ (43),ఇందిరా గాంధీ నగర్ కు చెందిన భాగ్యలక్ష్మి భర్త గోపాల్ (41) లకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు ధనలక్ష్మి (2.00 లక్షలు), కృష్ణ బిట్టు (1.00 లక్షలు), భాగ్య లక్ష్మీ (2.00 లక్షలు), అఫ్రీన్ బేగం (2.00 లక్షలు) లకు మంజూరు చేయించి ఈరోజు చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల చేతులమీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు సుధాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ, మెట్ల శీను, జల్దా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్, శ్రీనివాస్, విత్తనాల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ శివప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీసీ నేత బోయిన మహేష్ యాదవ్




**శేరిలింగంపల్లి,ఆగష్టు 30 (వార్తాప్రభ):**మియాపూర్ పోలీస్ స్టేషన్ సిఐ శివ ప్రసాద్ జన్మదిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ ఆదర్శవంతమైన సేవలు మన ప్రజలకు నిత్యానందాన్ని కలిగిస్తూ పోలీసు వ్యవస్థకి గౌరవాన్ని తెచ్చిన విధంగాఇంకా అనేక సంవత్సరాలు మీరు ప్రజాసేవలోప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాబు రెడ్డి,సురేష్,శ్రీనివాస్ యాదవ్,సలిం,రామ కృష్ణ సాయి రెడ్డి,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## రుషికొండ...వైసీపీ కి గుది బండ !

ఏమనుకుని చేశారో, ఏమి ఆశించి చేశారో లేక ఏ విధంగా అంచనాలు వేసుకున్నారో తెలియదు కానీ విశాఖలోని రుషికొండ మాత్రం వైసీపీకి రాజకీయంగా గుదిబండగా మారిపోయింది. కక్కలేక మింగలేక అన్నట్లుగా పరిస్థితి తయారు అయింది. అధికారంలో ఉన్నపుడు ఏమి చేసినా చెల్లుతుంది అన్న ఆలోచనతో చేశారో ఏమో తెలియదు కానీ ఇపుడు దానికి భారీగానే రాజకీయ మూల్యం చెల్లించుకుంటోంది వైసీపీ అని అంటున్నారు. రుషికొండని టచ్ చేసి వైసీపీ ఇపుడు ఆపోసోపాలు పడుతోంది అని అంటున్నారు.నిజానికి ఏ ప్రభుత్వం అయినా ఒక అద్భుత కట్టడం నిర్మించాలనుకున్నపుడు విపరీతంగా ప్రచారం చేసుకుంటుంది. ఆ క్రెడిట్ తమకు దక్కేలా చూసుకుంటుంది. విశాఖలో రుషికొండ మీద పాత పర్యాటక భవనాలు తీసేసి కొత్తవి నిర్మించాలని అనుకున్నపుడు వాటి గురించి మంత్రులు కానీ కీలక నాయకులు కానీ ఎందుకు సవివరంగా చెప్పలేకపోయారు అన్న చర్చ నాటికీ నేటికీ ఉంది సైలెంట్ గానే మొత్తం రుషికొండ నిర్మాణం పనులు కానిచ్చేశారు. అక్కడ ఏమి జరుగుతోంది అన్నది బయట ప్రపంచానికి తెలియచేయాలని కూడా కనీస మాత్రంగా అనుకోలేదు అంటారు.ఇక రుషికొండ అంటే విశాఖ నడిబొడ్డున ఉన్న బ్రహ్మాండమైన పర్యాటక క్షేత్రం. అక్కడికి నిత్యం ఎంతో మంది పర్యాటకులు వస్తూంటారు గతంలో హరితా రిసార్ట్స్ ఉండేవి. అలా దానికి కోట్లాది రూపాయలు ఆదాయం వచ్చేది. అయితే 2021 లో పాత భవనాలు కూల్చడంతో వివాదం మొదలు అయింది. ఎందుకు కూలుస్తున్నారు అని విపక్షాలు నిలదీశాయి. అక్కడ ఏమి జరుగుతుందో తాము చూస్తామని కూడా డిమాండ్ చేశాయి. అయితే విపక్షాలకు చూసేందుకు సైతం అనుమతులు ఇవ్వలేదు. ఎన్నో ఆంక్షలు పెట్టారు. దాంతోనే మరింతగా అనుమానాలు అందరిలో పెరిగిపోయాయి. చంద్రబాబు పవన్ ఇలా అనేక మంది నాయకులు రుషికొండ మీద ఏమి జరుగుతుంది అన్నది చూడాలని అనుకున్నారు. కానీ వెళ్ళనీయని పరిస్థితులు ఏర్పడ్డాయి.ఇక రుషికొండ ప్రాంతం అంతా ప్రభుత్వానిదే. పర్యాటక శాఖకు సంబంధించినది. అయితే అక్కడ నిర్మిస్తున్న భవనాలు కూడా ప్రభుత్వానికే చెందుతాయి కదా. కానీ దానికి జగన్ ప్యాలెస్ అని విపక్షాలు అన్నపుడు అయినా కాదు అవి ప్రభుత్వ భవనాలు అని చెప్పలేకపోయారు. అంతే కాదు అవి దేని కోసం నిర్మిస్తున్నామో కూడా విడమరచి చెప్పలేకపోయారు. మరి ఎందుకు ఇంత రహస్యం పాటించారో కూడా ఎవరికీ అర్థం కాలేదు. దాంతో రుషికొండకు గుండు కొట్టిస్తున్నారు అన్న విపక్షాల ప్రచారం జనంలోకి పెద్ద ఎత్తున వెళ్ళిపోయింది. అది కూడా ఎన్నికల్లో వైసీపీ ఓటమికి కారణం అయింది అంటారు.

# పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు మహర్దశ

- ఎమ్మెల్యే సుజనా చౌదరి చొరవతో మారనున్న అంగన్ వాడిల రూపు రేఖలు
- అధునాతన హంగులతో కొత్త సొబగులు





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 30 (వార్తా ప్రభ ప్రతినిధి)**చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను అందించడంతోపాటు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ వారి ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను సరికొత్త హంగులతో మార్చడానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రయత్నిస్తున్నారు సాధారణంగా అంగన్వాడీ కేంద్రాలంటే ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా ఉంటాయి. కానీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో ఉన్న అంగన్వాడీలను పూర్తిగా రంగురంగుల కళాకృతులతో చూడగానే చిన్నారులనే కాకుండా వారి తల్లి తండ్రులను కూడా ఆకట్టుకునేలా ఎమ్మెల్యే సుజనా చౌదరి తీర్చిదిద్దుతున్నారు.పశ్చిమ లోని అంగన్వాడీ కేంద్రాలకు , కార్పొరేట్ కిడ్స్ స్కూల్స్ తరహాలో గోడలపై ఆకట్టుకునే బొమ్మలతో పెయింటింగ్ వేయిస్తున్నారు. ఎమ్మెల్యే సుజనా ఆదేశాలతో సుజనా ఫౌండేషన్, సీడ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పశ్చిమ లోని మల్లికార్జున పేట, పేజ్జోని పేట, కేదారేశ్వరపేట, మహంతిపురం, బ్రాహ్మణ వీధి తదితర ప్రాంతాలలోని 13 అంగన్వాడీ భవనాలకు కొత్త హంగులు దిద్దారు. రంగురంగుల కళాకృతులను వేయడంతో , అంగన్వాడీ కేంద్రాలపై అటు పిల్లలు, ఇటు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు.పిల్లల మనసుకు నచ్చేలా ఆరోగ్యకరమైన వాతావరణం లో రంగురంగుల ఆకృతులతో పెయింటింగ్ ఏర్పాటు చేయటం తో చిన్నారుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే సుజనా చౌదరి ను కొనియాడుతు కృతజ్ఞతలు తెలుపుతున్నారు..

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలి

*స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో ఆర్జేడీ నాగమణి*



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పాఠశాల లోని విద్యార్థుల వ్యక్తిగత మానసిక,శారీరక పురోగాభివృద్ధికి వ్యాయామ ఉపాధ్యాయులు కృషి ఎంతైనా అవసరమని రాష్ట్ర పాఠశాల విద్యా ప్రాంతీయ ( కాకినాడ) సంచాలకులు శ్రీమతి జి.నాగమణి పేర్కొన్నారు.శనివారం ఎన్ టి ఆర్ జిల్లా విద్యాశాఖాధి కార్యాలయం లో స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్లెన్స్ అవార్డు ల ప్రదానోత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి శ్రీమతి నాగమణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేడు విద్యార్థులు ప్రతి చిన్న విషయానికి మానసిక ఒత్తిడికి గురై ఆత్మ హత్యలు దాకా వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు దేనినైనా ఎదుర్కొనే మానసిక స్థైర్యం ఉందని అది వ్యాయామ ఉపాధ్యాయులు వల్లే సాధ్యమవుతుందని అన్నారు.అన్ని ఒత్తిళ్లను అధిగమించడానికి అది ఒక్క వ్యాయామం ,ఆటల వల్లే సాధ్యమని,కావున పాఠశాలల్లో వ్యాయామం క్రీడలు తప్పనిసరిగా జరిగేలా వ్యాయామ ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని కోరారు.జిల్లా విద్యాశాఖాధి కారి యు వి సుబ్బారావు మాట్లాడుతూ చిన్న దేశాలు ఒలింపిక్స్ లో పతకాల సాధించడం లో ముందంజలో ఉన్నాయని మనం చాలా వెనుకంజలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలల్లో విద్యార్థులు అందరూ ఆటలు ఆడేలాగా వ్యాయామ ఉపాధ్యాయులు చొరవ చూపించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్లెన్స్ అవార్డు రాష్ట్రం లోని ఎన్ టి ఆర్ జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం ఎంతో గర్వ కారణం అని,గత మూడేళ్ళనుంచి ఈ అవార్డులను రాష్ట్రం లో నే ఎన్టీఆర్ జిల్లా దక్కించుకోవడం సరికొత్త రికార్డు అని హర్షం వ్యక్తం చేశారు.అనంతరం రాష్ట్రం లోని ప్రథమ స్థానం సాధించిన నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రవిప్రసాద్,వ్యాయామ ఉపాధ్యాయులు టి శ్రీలత,టి.విజయ వర్మ లను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.అదేవిధంగా జిల్లా లో ద్వితీయ స్థానం కె బి సి జిల్లా పరిషత్ హై స్కూల్,తృతీయ స్థానం ఎస్ టి వి ఆర్ మున్సిపల్ హై స్కూల్,చతుర్థ స్థానం నిడమానూరు జిల్లా పరిషత్ హై స్కూల్,ఐదవ స్థానం ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్ కు అవార్డులను అందజేశారు. గత మూడేళ్ల నుంచి పాఠశాల క్రీడల్లో ఎన్టీఆర్ జిల్లా రాష్ట్రం లో నే అగ్ర స్థానం నిలవడానికి తోడ్పడిన జిల్లా విద్యా శాఖ అధికారి యు వి సుబ్బారావు ను వ్యాయామ ఉపాధ్యాయులు గానం గా సత్కరించారు.ఈ కార్యక్రమం లో కార్యాలయ సూపరింటెండెంట్ జి.రమణ కుమారి,వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్ వి వి భాస్కర్,డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు, లు పాల్గొన్నారు.

# గణేశుడుకి మూడవ రోజు ప్రత్యేక పూజలు

*కార్యక్రమంలో పాల్గొన్న చేజర్ల టీడీపీ అధ్యక్షుడు సిరాజుద్దీన్*



**చేజెర్ల ఆగస్టు 30 (వార్తాప్రభ)** చేజర్లలో వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.మూడవ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు షేక్ సిరాజుద్దీన్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చల్ల సుధీర్ రెడ్డి దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు.బస్టాండు హాస్టల్ వీధిలో ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహం వద్ద భక్తులు విశేషంగా హాజరై పూజలు చేశారు.కమిటీ సభ్యులు మాదాల జనార్ధన్ నాయుడు దేవతి రమేష్ బొగ్గవరపు సుధాకర్ ఆత్మకూరు వెంకటేశ్వర్లు పువ్వాడ శ్రీనివాసులు బొగ్గవరపు భానుతేజ మాదాల కమలేష్ నాయుడు తదితరులు కార్యక్రమంలో పాల్గొని వినాయకుని ఆశీర్వాదం కోరుకున్నారు.ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించగా స్థానిక భక్తులు, యువత విస్తృతంగా పాల్గొని ఉత్సవానికి మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చారు. స్థానికులు వినాయక చవితి ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతు న్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

# శ్రీ బొజ్జ గణపతి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ





**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 30: (వార్తా ప్రభ ప్రతినిధి)** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శనివారం మధ్యాహ్నం 48వ డివిజన్ లో శ్రీ బొజ్జ గణపతి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో 2000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం 48వ డివిజన్ మాజీ అధ్యక్షులు పేరా బత్తుల రమణ మాట్లాడుతూ శ్రీ బొజ్జ గణపతి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో గణపతి మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్నదాన కార్యక్రమానికి తమ నాయకులు నాగుల్ మీరా ఆరోగ్య కారణాల రీత్యా హాజరు కాలేకపోయారని వివరించారు. సెప్టెంబర్ ఒకటో తేదీ సాయంత్రం పురవీధుల్లో వినాయకుని ఊరేగింపు, అనంతరం నిమజ్జన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి అంజిబాబు, బ్రాహ్మణ వీధి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గణపా రాము, తెలుగుదేశం జిల్లా కార్యదర్శి రహంతుల్లా ఖాజా, మాజీ కార్పొరేటర్ డివి. రమణబాబు, గుడేల పోలి ,సగురుపిళ్ళ రమేష్ , ధీటి ప్రభుదాస్ , నవిరి మహేష్, ఉప్పాడి రాము, ఎం. రామకృష్ణ,రాయన రాజా, పేరా బత్తుల వీరకుమార్, ఎస్ కే. నాగూర్ , అక్బర్, రషీద్ , పేరా బత్తుల రాజేశ్వరి, ఈది పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# మైనం పాటి హైట్స్ లో అన్న ప్రసాద వితరణ



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భవానిపురం , మైనంపాటి వారి వీధి , మైనంపాటి వెంకటయ్య హైట్స్ లోని వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆ గణనాథుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, మైనంపాటి రమేష్, మైనంపాటి వెంకటరత్నం, అవినాష్ గుప్తా, నరేంద్రబాబు, కృష్ణ, సుబ్బారావు, పచ్చవ మల్లికార్జున, బ్రహ్మారెడ్డి, మంగళపురి మహేష్, గడ్డిపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

# మెరుగైన వైద్యం కోసం ఎల్ .ఓ .సీ అందజేత



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్.ఓ.సి ను శనివారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి 34 వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రుద్రపాటి వెంకటేష్ , టీడీపీ అధ్యక్షుడు అడ్డూరి కొండలరావు అందజేశారు.34 వ డివిజన్ కు చెందిన రామనబోయిన వేణు (21) కీళ్లవాతం తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.అతనికి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రుద్రపాటి వెంకటేష్ ఎన్డీఏ కార్యాలయంలో ఎల్ .ఓ. సీ కొరకు దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 3 లక్షల 50 వేల ఎల్. ఓ.సీ పత్రాన్ని బాధితుడికి అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ.సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు ఈ కార్యక్రమంలో కూటమి నేతలుఅబ్బూరి శ్రీనివాస్, జగదీష్, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్, కొల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కన్నతల్లి కాంక్ష



అర్థం చేసుకునే హృదయము
చిరునవ్వులు చిందే వదనము
ఉంటే జీవితంలో చాలు
అగునుభవిత
బంగారు మయము
క్షమించగలిగే మంచిగుణము
వైరిని ప్రేమించే తత్వము
కల్గియుంటే మేలు మేలు
అవుతుంది
వసుదైక కుటుంబము
చెయ్యందించే ఘన స్నేహము
అవసరమైతే కాస్త త్యాగము
చూపాలోయ్! ఖచ్చితంగా
అపురూపమైన ఐకమత్యము
చివరికి మిగిలేది బ్రతుకున
మానవత్వమే తెలుసుకో
పరోపకారమే మనసున
స్వార్థాన్ని వదిలేసి నింపుకో

**గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,9966414580

# న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ , సేవలు అభినందనీయం

*ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్*







**విజయవాడ పశ్చిమ ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అనాథలకు, పేద రోగులకు, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు ,న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో , దాతల సహాయంతో వైద్య సేవలతో పాటు పౌష్టికాహారాన్ని అందించడం అభినందనీయమని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అన్నారు.. న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో, సితార సెంటర్, జీకే కన్వెన్షన్ లో శనివారం "ఆత్మీయ చేయూత" పేరుతో పౌష్టికాహారం కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని 300 మంది పేద రోగులకు పౌష్టికాహారం గల కిట్లను పంపిణీ చేశారు.పేదలకు, అనారోగ్య బాధితులకు, హెచ్ఐవి తో జీవిస్తున్న చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తూ దాతృత్వం చాటుకుంటున్న న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఫౌండర్ అండ్ సెక్రటరీ సాయి వినయ్ కుమార్ ను మరియు దాతలను, సామాజిక సేవలో భాగస్వాములై కంటి చికిత్సలను అందిస్తున్న మ్యాక్సీవిజన్ కంటి ఆసుపత్రి వైద్యులను, ప్రజా వైద్యశాల డాక్టర్ శ్రావణ్ కుమార్ ను అభినందించారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆధ్వర్యంలోని సుజనా ఫౌండేషన్ ద్వారా తమ వంతు సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు రాజరాజేశ్వరి దేవి, మన ఆరోగ్యం ఎడిటర్ వలవల రాంబాబు, ప్రజా వైద్యశాల డాక్టర్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముడుమేరు ముంపు శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలి.

*తక్షణం 10,000 కోట్లు నిధులు మంజూరు చేయాలి.*
*రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలి..*
*బోయి సత్యబాబు సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి.*



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైయస్సార్ కాలనీ ముంపు నివారణ చర్యలు చేపట్టడంలో పాలకుల వైఫల్యం. సెప్టెంబర్ ఒకటో తేదీ ముడుమేరు ముంపు వచ్చి ఏడాది అవుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహించడం అన్యాయం అన్నారు.1964 మిత్రా కమిటీ సిఫార్సులు నేటికీ ఎంతో విలువైన అంశాలు ఉన్న పాలకులు మారుతున్న ముంపు నివారణ శాశ్వత చర్యలు తీసుకోవడంలో శ్రద్ధ లేదని తెలిపారు. బడా కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు ప్రజాధనం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలాదిమంది ప్రజల ప్రాణాలు ఆస్తులు కాపాడే ఇప్పుడు మీరు ఆధునికరణ రిటైర్యం ఇవ్వాలి నిర్మాణ పనులకు నిధులు ఎందుకు కేటాయించాలని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి బుడమేరు ముంపు నష్ట అంచనాలు 15 వేల కోట్లు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని ముఖ్యమంత్రి ప్రకటించి ఏడాది అవుతున్న నేటికి కేంద్రం నుండి ఎటువంటి నిధులు రాకపోవడం ముఖ్యమంత్రి వైఫల్యం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వాన్ని కూటమి బలంతో నడిపిస్తూ కనీసం 10 వేల కోట్లు ముడుమేరు ముంపు నివారణ చర్యలకు సాధించకపోవడం విజయవాడ ఎన్టీఆర్ జిల్లా ప్రాంతాలను అభివృద్ధికి దూరంగా ఉంచడమే అని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా 600 కోట్లు పైన విరాళాలు అందించిన కేంద్ర ప్రభుత్వం నుండి నష్టం అంచనాలను ఎందుకు సాధించలేకపోతున్నారు ప్రజలకు సమాధానం చెప్పాలి. సెప్టెంబర్ ఒకటో తేదీ నాటికి ముడుమేరు ముంపు నివారణకు సంబంధించి శాశ్వత చర్యలు ముఖ్యమంత్రి శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నగరంలో ఉన్న ఎమ్మెల్యే ఎంపీలు ఈ నిధులు రాబట్టంలో వైఫల్యం చెందితే మీ పదవులకు రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు. సెప్టెంబర్ 1వ తేదీ కలెక్టర్ కార్యాలయానికి వరద ముంపు బాధితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇచ్చేందుకు ప్రజలు కలిసి రావాలని కోరారు. వైయస్సార్ కాలనీ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది కాలనీ నాయకులు కే రవి. ఏ శ్రీనివాస్. విజయదుర్గ. పరమేశ్వరరావు. సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్కడ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసేదిలేదు

*నున్నలో వివాదస్పదస్థలంపై తుది నిర్ణయం తీసుకున్న విద్యుత్‌శాఖ*
*పీజీఆర్ఎస్ ఫిర్యాదుదారునికి స్పష్టం చేసిన ఏఈ శివారెడ్డి*



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యుత్‌శాఖ నున్న పటమట బజార్‌లో కోదండ రామాలయం ఎదురుగా గ్రామ పంచాయతీ డ్రైనేజీపై రెండో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. ట్రాన్స్‌ఫార్మర్ ప్రతిపాదిత స్థలం వివాదస్పదంగా ఉన్నందున అక్కడ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయకూడదని ఉన్నతాధికారులు నిర్ణయించారు. అదే విషయాన్ని ఏపీసీపీడీసీఎల్ నున్న సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) శివారెడ్డి స్థానికులకు శనివారం తెలియజేశారు. ఈ నెల 25వ తేదీన డ్రైనేజీపై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయవద్దని, అలా చేయడం వల్ల ప్రమాదం పొంచి ఉందంటూ స్థానికుల పక్షాలన నున్న పీఏసీఎస్ మాజీ ఉపాధ్యక్షుడు ఢిల్లీ వెంకటేశ్వరరావు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో (పీజీఆర్ఎస్ – మీ కోసం) జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ లక్ష్మీశకు వినతిపత్రం అందజేశారు. దీనిపై విచారణ జరిపి తక్షణ చర్యలు చేపట్టాలని విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం నున్న ఏఈ శివారెడ్డి, ఇతర సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. ఆ స్థలం వివాదస్పదంగా ఉన్నందున అక్కడ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయలేమని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని ఏఈ శివారెడ్డి బాధితులకు లిఖితపూర్వకంగా అందజేశారు. తమ సమస్యపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించినందుకు స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

**స్త్రీ శక్తి విజయోత్సవ సభకు వేల సంఖ్యలో తరలివచ్చిన మహిళలు**

**నేను ఎమ్మెల్యే అభ్యర్థి అవుతాను : సుధా రెడ్డి సంచలన వ్యాఖ్యలు**




**చంద్రగిరి :ఆగస్టు 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)** చంద్రగిరి నియోజకవర్గ కేంద్రంలో శనివారం జరిగిన స్త్రీ శక్తి విజయోత్సవ సభ, భారీ ర్యాలీ అద్భుత విజయాన్ని సాధించింది. ఉదయం 11 గంటలకు నాగాలమ్మగుడి నుండి ప్రారంభమైన ర్యాలీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు ఉత్సాహంగా సాగింది. టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆరు మండలాల నుండి వేలాదిగా మహిళలు తరలివచ్చి చంద్రగిరి పట్టణాన్ని కిక్కిరిసేలా తీర్చిదిద్దారు. చంద్రగిరి నూరు జంక్షన్ నుంచి మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీ గా వచ్చి సభా ప్రాంగణం వద్దకు చేరుకున్నారు. పదులు కాదు, వందలు కాదు, వేల సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో చంద్రగిరి ఎమ్మెల్యే పునవర్తి నాని మాట్లాడుతూ సాఫ్ట్వేర్ రంగంలో కూడా మహిళలు ముందుండాలని కోరుకునే ఒక్క నాయకుడు నారా లోకేష్ మాత్రమే అని ఆయన తెలిపారు. గతంలో కుటుంబాన్ని సాకేది మగవారే అయినా, ఇప్పుడు మహిళలు పుట్టింటిని మాత్రమే కాకుండా, మెట్టినింటిని కూడా సమానంగా చూసుకునే స్థాయికి ఎదిగారు అని ప్రశంసించారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులు చదువుకోవాలనే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు అని వివరించారు. మహిళలు ముందుకు వస్తే సమాజం మొత్తం అభివృద్ధి సాధిస్తుందని, 'స్త్రీ శక్తే సమాజ బలం' అని ఆయన గుర్తు చేశారు. అనంతరం టిటిడి బోర్డు మెంబర్ ,తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ శక్తి పథకం ద్వారా మహిళల ఆత్మవిశ్వాసం పెరిగి, కుటుంబ ఆర్థిక స్థితి బలపడుతుందని దివాకర్ రెడ్డి తెలిపారు. అమ్మ ఒక్కరే ఇంటిని నిలబెట్టగల శక్తి అని గుర్తుచేస్తూ, మహిళలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు పొందాలని పిలుపునిచ్చారు. చంద్రగిరిలో జరిగిన ఈ సభలో పాల్గొన్న మహిళలు అధిక సంఖ్యలో హాజరై, అభివృద్ధి, సాధికారత పట్ల తమ మద్దతును వ్యక్తం చేశారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పులివర్తి సుధా రెడ్డి ప్రసంగిస్తూ గ్రూపు రాజకీయాలపై సుధా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. చాలామంది తెలిసి తెలియక చంద్రగిరి నియోజకవర్గ విడిపోతున్నది మనలాలు విడిపోతాయని గ్రూపులు కడుతున్నారని అన్నారు. కానీ 2029 వరకు పునవర్తి నాని చంద్రగిరి ఎమ్మెల్యే గా ఉంటారని మీరెవర అధైర్య పడద్దని తెలిపారు .అందరూ కలిసి ఉంటేనే మరోసారి మనం గెలవ కలుగుతామని అని 2029లో జరిగే ఎన్నికల్లో కూడా నానియే చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని ఆమె భరోసా ఇచ్చారు. ఒకవేళ 33 శాతం మహిళా రిజర్వేషన్ వస్తే నేను కూడా ఎమ్మెల్యే అభ్యర్థిని అవుతారని చెప్పడం సంచలంగా మారింది. చంద్రగిరి నియోజకవర్గం నలుమూలల నుండి విచ్చేసిన మహిళలకు శిరస్సు వంచి నమస్కారం తెలుపుతూ ప్రసంగాన్ని ప్రారంభించారు. పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా ఈ స్త్రీ శక్తి విజయోత్సవ సభకు విచ్చేసిన మహిళలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు శ్రీ వెంకటేశ్వరుని మాస కల్యాణం...



**గుడ్లవల్లేరు:ఆగస్టు 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధిలో ఆదివారం స్వామివార్లకు వేద పండితులు మాస కల్యాణాన్ని నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని శనివారం దేవస్థాన ధర్మకర్తలు పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి, బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తెలిపారు. ఈ కల్యాణాన్ని మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులెల్లరూ విచ్చేసి స్వామివారి కల్యాణంలో పాల్గొని తరించి తీర్ధ ప్రసాదాలను స్వీకరించవలసిందిగా కోరారు.

# వైభవంగా వినాయక నిమజ్జన ఊరేగింపు



**కోడూరు, ఆగస్టు 30( వార్తా ప్రభ) :**గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేశ నిమజ్జన ఊరేగింపు కోడూరు అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ వారు వైభవంగా నిర్వహించారు. కోడూరు అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహాన్ని ఘనంగా ఊరేగింపుగా తరలించి ఉల్లిపాలెం కృష్ణానది లో నిమజ్జనం చేయనున్నారు. శనివారం గణనాథుని విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి సాంప్రదాయ బద్ధంగా మేళతాళాలతో గ్రామపురవీధులలో ఊరేగించి నిమజ్జనానికి సాగారు. అర్చకులు శ్రీను గురు స్వామి పూజలు నిర్వహించగా ఆలయ ధర్మకర్త బడే బావన్నారాయణ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# వెంకన్న భక్తులకు అన్నసమారాధన....



**గుడ్లవల్లేరు: ఆగస్టు 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం భక్తుల సందడి అధికమైంది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తిప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెయిల్ ప్రతినిధి పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మెయిల్ మేనేజింగ్ డైరెక్టర్ పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థికసాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్నప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

# వర్సిటీ లో క్రీడా వసతులకు చర్యలు

**కెయూ ఉపకులపతి ఆచార్య కె. రాంజీ**




**మచిలీపట్నం ఆగస్టు 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా విశ్వవిద్యాలయం లో క్రీడా వసతుల కల్పన కు ఖేలో ఇండియా పథకం కింద నలభై రెండు కోట్లతో ప్రతిపాదనలు ను కేంద్ర ప్రభుత్వం వద్దకు పంపడం జరిగిందని ఉపకులపతి ఆచార్య కె. రాంజీ వెల్లడించారు. జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం సందర్భముగా శుక్రవారం మేజర్ ధ్యాన్ చంద్, గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో కృష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యములో అఖిల భారత విశ్వవిద్యాలయాల స్థాయిలో మహిళల నెట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. అదేవిధంగా తెలుగు భాషా వికాసం కోసం గిడుగు రామ్మూర్తి చేసిన కృషిని శ్లాఘించారు. మాతృభాష ను నిర్లక్ష్యం చేయకుండా ఆంగ్ల భాష పై పట్టు సాధించాలన్నారు. వికసిత భారత్ 2047 - యువ కనెక్టింగ్ నోడల్ అధికారి డా ఎల్. సుశీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 18 సార్లు రాష్ట్ర హాకీ జట్టు సభ్యురాలిగా జాతీయ స్థాయిలో పాల్గొన్న జ్యోతి నీ ఘనంగా సత్కరించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డా జె. నవీన లావణ్య లత, ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం. శ్రావణి, ఆచార్య మారుతి, ఫిజికల్ డైరెక్టర్ గోపి పలువురు సహాయ ఆచార్యులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం రెండు కిలోమీటర్లు వాక్ తాన్ నిర్వహించారు.

# అస్త్ర అపార్ట్మెంట్ లో ఘనంగా వినాయక చవితి మహోత్సవాలు

**రూ 20 నోట్లతో బొజ్జ గణపయ్యకు అలంకరణ**





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కనున్న పోతిన చిన్నా నగర్ లోని అస్త్ర అపార్ట్మెంట్ సెల్లారులో వినాయక చవితి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా శనివారం వినాయక విగ్రహాన్ని మహిళా బృందాలు రూ 20 నోట్లతో అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విఘ్నేశ్వరా సేవా సమితి ఆధ్వర్యంలో మూడో వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా మహిళా బృందం వినాయకుని సన్నిధిలో శ్రీ లలితా పారాయణ పఠనం జరుపుతున్నారు. ఆదివారం వినాయక నిమజ్జనం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**మున్సిపల్ అధికారుల పనితీరుపై మండిపడ్డ చైర్మన్ కౌన్సిలర్లు**



**జగ్గయ్యపేట ఆగస్టు 30 (వార్తా ప్రభ)** పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశంలో పలు రకాల పనులకు టెండర్ల ప్రక్రియ, పలు బిల్లులు ఆమోదం పొందాయి. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ పట్టణంలో పలు వార్డులలో గత 20 రోజులుగా మంచినీటి సరఫరా జరగడం లేదని. ముఖ్యంగా ఆర్టీసీ కాలనీ లో మంచినీటి సరఫరా సరిగా జరగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని. ఈ విషయంపై అధికారులకు కనీసం చీమకుట్టినట్టైనా లేదని, మున్సిపల్ అధికారుల పనితీరు సరిగా లేదని ఆయన మండిపడ్డారు. వర్షాకాలంలో వరదలు వచ్చి పోయిన వార్డులలో శానిటేషన్ అధ్వానంగా ఉందని, కనీసం బ్లీచింగ్ కూడా చల్లడం లేదని ఆయన ధ్వజమెత్తారు. మరో కౌన్సిలర్ వట్టె మనోహర్ మాట్లాడుతూ అధికారుల పనితీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు ఉందని కచ్చితంగా మంచినీరు ఎన్ని రోజుల్లో సరఫరా చేస్తారో తెలియజేయాలని పట్టు పట్టారు. ఇంకా మరికొన్ని సమస్యలపై ఆయన ప్రసంగిస్తుండగా చైర్మన్ అభ్యంతరం తెలపడంతో వట్టెం మనోహర్ కౌన్సిల్ సమావేశాన్ని వాకౌట్ చేసి వెళ్లిపోయారు. అదే బాటలో అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా కౌన్సిల్ సమావేశం నుండి వాకౌట్ చేస్తున్నట్లు కౌన్సిలర్ గొట్టే నాగరాజు కౌన్సిల్ సమావేశం నుండి వెళ్లిపోయారు. మరో కౌన్సిలర్ గింజపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కష్టపడి నిధులు తీసుకొస్తుంటే అధికారుల పనితీరుతో ప్రజలలో కౌన్సిలర్లు తలెత్తుకొని తిరగలేకపోతున్నామని. సచివాలయాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ఆరోపించారు. మరో వైస్ చైర్మన్ హాపీ జున్నీసా బేగం మాట్లాడుతూ మహా నాయకుల విగ్రహాలకు అడ్డంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని. ఎన్టీఆర్ సర్కిల్లో వినాయకుడి మండప నిర్వహకులు పచ్చని చెట్టును నరికి వేయడంపై అభ్యంతరం తెలియజేశారు. పదో వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి మాట్లాడుతూ పట్టణంలో పాత ఇనుము వ్యాపారం చేసేవారు పాత ఇనుమును ఇతర సామాన్లను రోడ్డుపై వేసి రోడ్లను ఆక్రమించి వ్యాపారం చేస్తున్నారని. కూరగాయల మార్కెట్ వెనక భాగంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించే పాత సామాన్ల కొట్లు, టిఫిన్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ ఇకనైనా అధికారులు నిర్లక్ష్యం విడి పని చేయాలని, గతంలో ఆమోదం పొందిన అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని, పట్టణంలో పాల్దిన్ కవర్ల వినియోగం ఎక్కువగా ఉందని, పాల్దిన్ కవర్లు వినియోగించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ పట్టణానికి సరఫరా అవుతున్న మంచినీటి వ్యవస్థ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కౌన్సిల్ సభ్యులకు వివరించారు. రానున్న కాలంలో సభ్యులందరూ ఆమోదం మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని తక్కువ మ్యాన్ పవర్ తో లోపాలు లేకుండా మంచినీరు అందించడానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. మరియు ఇటీవల కాలంలో మరణించిన పట్టణ మాజీ కౌన్సిలర్లకు నివాళులర్పించారు.



## ఆకుపాటి సారధ్యంలో పసుపులేటి వీరయ్య దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు



**కనిగిరి ఆగస్టు 30 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, రెండవ ఎంపీటీసీ సభ్యులు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ నివాసం వద్ద ఏర్పాటుచేసిన గణనాథుని మండపం దగ్గర శనివారం పసుపులేటి వీరయ్య దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొని గణనాథునికి జొన్న పట్ల తేజ స్వామి వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య, మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, అచ్చమాంబ పేరంటాలు దేవస్థానం చైర్మన్ అడుసుమల్లి నరసింహారావు, పామూరు నీటి సంఘం అధ్యక్షులు పాలపర్తి రమణయ్య, వాయినేని రాఘవ, ఖాజా రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఆకుపాటి సారధ్యంలో గణనాథుని మండపం వద్ద పసుపులేటి వీరయ్య దంపతుల అన్న ప్రసాద వితరణ



**కనిగిరి ఆగస్టు 30 వార్తా ప్రభ ప్రతి నిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ టిడిపి నాయకులు, మండల రెండవ ఎంపీటీసీ, ప్రకాశం జిల్లా ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ నివాసం వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద శనివారం పసుపులేటి వీరయ్య దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి పట్టణంలోని ప్రముఖులు పాల్గొని ప్రజలందరికీ విఘ్నాలు తొలగిపోయి కొత్త ఆశలు, ఆశయాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి రమణయ్య,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కొండిశెట్టి వెంకట రమణయ్య, ప్రముఖ బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, హాస్పిటల్ డైరెక్టర్ నరసింగు సాంబశివరావు, పామూరు నీటి సంఘం చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, గద్దె సుధాకర్, చలివేంద్రం సుబ్బారావు, షేక్ ఖాజ రహమతుల్లా, వాయునేని రాఘవ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆకుపాటి ఆధ్వర్యంలో అంకాలమ్మ వీధి లో పసుపులేటి వీరయ్య దంపతుల అన్నదాన కార్యక్రమంలో టిడిపి శ్రేణులు



**కనిగిరి ఆగస్టు 30 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ టిడిపి నాయకులు, రెండవ ఎంపీటీసీ సభ్యులు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ నివాసం వద్ద ఏర్పాటుచేసిన గణనాథుని మండపం వద్ద శనివారం పసుపులేటి వీరయ్య దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పామూరు పట్టణంలోని ప్రముఖ టిడిపి శ్రేణులు పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పామూరు పట్టణ టిడిపి అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, హాస్పిటల్ డైరెక్టర్ నరసింగు సాంబశివరావు, బూత్ ఇన్చార్జులు బత్తుల నాగేశ్వరరావు, సిద్ధవటం తిరుపతయ్య, టిడిపి నాయకులు నీరు కట్టు నాయబ్ రసూల్ , ఇండ్ల నరసింహారావు, కుప్పాల రామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లిలో పర్యటించండి- మంత్రి దుర్గేష్ కు జనసేన నేతల విజ్ఞప్తి



**కొండపల్లి, ఆగస్టు 30 (వార్తా ప్రభ ప్రతినిధి):** పర్యాటక కేంద్రమైన కొండపల్లిలో పర్యటించాలని పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కు జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, ప్రోగ్రామ్ కమిటీ నాయకులు పురమా సతీష్ కుమార్ కోరారు. ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ ను జనసేన పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పర్యాటక కేంద్రంగా ఉన్న కొండపల్లి ఖిల్లా, కొయ్య బొమ్మలు, పవిత్ర సంగమం విశిష్టతను మంత్రికి వివరించారు. పర్యాటకులకు నచ్చేలా, మెచ్చేలా ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి దుర్గేష్ తప్పకుండా కొండపల్లిలో పర్యటించి అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో జనసేన పార్టీ మైలవరం మండల ఉపాధ్యక్షుడు పడిగల ఉదయ్, ప్రధాన కార్యదర్శి ఆకుతోట ఈశ్వర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

# తెలుగు భాష- స్వర్ణ భారత్- తిక్కన" పురస్కారానికి 5 లక్షల రూపాయల మూల నిధి

**ప్రకటించిన మాజీ భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు**
**ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని సూచన**

**నెల్లూరు, ఆగస్టు 30:** :(వార్తా ప్రభ ప్రతినిధి)మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు తెలుగు భాషపై తన మమకారాన్ని మరోసారి చాటుకున్నారు. నెల్లూరులోని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రాన్ని శనివారం సందర్శించిన సందర్భంగా "తెలుగు భాష– స్వర్ణ భారత్– తిక్కన" పురస్కారానికి తన వ్యక్తిగత పెన్షన్ నుంచి 5 లక్షల రూపాయలు మూల నిధిగా ప్రకటించారు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం ప్రతి ఏటా ఎంపిక చేసే తెలుగు భాష సేవకులకు ఈ మూల నిధి నుంచి పురస్కారం అందజేస్తారు.నెల్లూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్ ఆవరణలో ఉన్న ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూఈ అధ్యయన కేంద్రాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై కూడా ఉందని అన్నారు. " భారత ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళికల్లో ప్రాచీన భారతీయ భాషల పరిరక్షణ, పోషణ, అభ్యున్నతి, ప్రాచుర్యం అత్యంత ప్రాధాన్యత గల అంశాలు. అందులో భాగంగానే వివిధ భాషల అధ్యయన కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఏ భాష అధ్యయన కేంద్రం అయినా ఆ భాష మాట్లాడే గడ్డపై ఉంటే న్యాయం జరుగుతుంది. అందుకే తిక్కన సోమయాజి నడవడిన నేల మీద ఈ విశిష్ట కేంద్రం ఏర్పాటు చేయడం సరైనది భావించి నా వంతు ప్రయత్నం చేశాను. తెలుగు భాషాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అద్దె లేకుండా తాత్కాలికంగా నైనా సరే ఉచితంగా ఈ కార్యాలయాన్ని ఇచ్చేందుకు ముందుకు వచ్చిన స్వర్ణభారత్ ట్రస్ట్ ట్రస్టీ దీపా వెంకట్ కు అభినందనలు." అని అన్నారు.ఆంధ్రుడు ఆరంభ సూర్యుడు అనే అపవాదు తప్పని ఈ తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రాన్ని అభివృద్ధి చేయడం ద్వారా మనం నిరూపించాలని వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. "కేంద్ర ప్రభుత్వ దూరదృష్టితో, మన చొరవతో ఈ విశిష్ట కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషమే. అయితే ఇంతటితో మన బాధ్యత ముగిసిపోలేదు. ఎందుకంటే ఈ కేంద్రం మన రాష్ట్రంలో ఉంది, మన భాష ప్రాచుర్యం కోసం ఏర్పడింది. అందుకే దీన్ని ప్రోత్సహించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన కూడా ఆధారపడి ఉంది. కేవలం కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత అని సరిపెట్టుకోకూడదు. అందుకే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని నేను కోరుతున్నాను. తెలుగు గడ్డపై ఉన్న ఈ కేంద్రం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ముందుకు రావాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యామంత్రి చొరవ తీసుకోవాలి. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా నడుం బిగించాల్సిన అవసరం ఉంది." అని చెప్పారు.తెలుగు భాషలో విస్తృతమైన పద సంపద ఉందని, దాన్ని కాపాడుకోవాలని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. "తెలుగుభాషలో పద సంపదకు కొదవలేదు. ఎన్నో పదాలు కనుమరుగయ్యాయి. కనుమరుగవుతున్నాయి. వాటన్నింటినీ సేకరించి, అర్థాలను విడమరిచి ప్రజలందరికీ చేరువ చేస్తే ఆధునిక భావనలకు దగ్గరగా ఉండే ఎన్నో పదాలు మన భాషలోనే దొరుకుతాయి. ఆంగ్లభాషపై ఆధార పడాల్సిన అవసరం లేదు. నిఘంటు నిర్మాణ శాస్త్రం, చరిత్ర, సమాజ శాస్త్రం, మానవ నిర్మాణ శాస్త్రం, పురావస్తు సాక్ష్యాలు, లిఖితప్రతులు, ప్రాచీన లిపి శాస్త్రం, కళ, వాస్తుకళ, ప్రవాసాంధ్ర గాథలపై ప్రత్యేక దృష్టి సారించి ఆధునిక సాంకేతిక పదాలకు సమానమైన సహజ తెలుగు పదాలను గుర్తించి వాడుకలోకి తేవాలి. ప్రజలే, ముఖ్యంగా గ్రామీణ ప్రజలు చాలా పదాలను సహజ రీతిలో సృష్టిస్తారు. వాటిని ఒడిసి పట్టుకోవాలి. తెలుగులో ఒక్కో ప్రాంతంలో ఒక్కో మాండలికంలో ఒక్కో విశిష్టత ఉంది. ఆయా మాండలికాల్లో, ఆయా ప్రాంతాల్లో ఎంతో పద సపంద దాగి ఉంది. ఆ పద సంపదనంతటినీ ఒక్క చోట చేర్చి అందరికీ అందుబాటులోకి తెస్తే కొత్తగా పదాలను సృష్టించే అవసరమూ తగ్గుతుంది. ఈ పనిని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం చేపట్టాలి." అని చెప్పారు. మన భాషా సాహిత్య, సంస్కృతీ పరిరక్షణకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఒక భాష





ప్రాధాన్యత తగ్గితే దాని చుట్టూ ఉన్న వేలాది సంవత్సరాల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు కూడా క్రమంగా తెరమరుగవుతాయని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో, ఇతర రాష్ట్రాల్లో ఉన్న ప్రాచీన తెలుగు ప్రతులను, గ్రంథాలను యుద్ధప్రాతిపదికన డిజిటలీకరించాలని సూచించారు.కార్యక్రమంలో ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు మాడభూషి సంపత్ కుమార్, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి శ్రీనివాసరావు, దూరదర్శన్ పూర్వ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రేవూరి అనంత పద్మనాభరావు తదితరులు పాల్గొన్నారు. మాడభూషి సంపత్ కుమార్ రచించిన కృష్ణదేవరాయల కీర్తి వ్యాస సంకలనం పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆయన వెంకయ్యనాయుడు కి అంకితమిచ్చారు.

# పర్యాటకం.. అభివృద్ధి పథం

**● రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ● రూ.13.5 కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో ఆధునికీకరించిన హరిత హోటల్ యాత్రినివాస్) ను ప్రారంభించిన మంత్రి దుర్గేష్ ● ఆర్కే బీచ్ దగ్గర టూరిజం సీఆర్వో కౌంటర్ ను ప్రారంభించిన మంత్రి దుర్గేష్ ● 5-7 సెప్టెంబర్ లో జరగనున్న వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ - 2025 బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రి దుర్గేష్ ● పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని వెల్లడి ● రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులతో పర్యాటకాభివృద్ధికి శ్రీకారం..● పలు పర్యాటక ప్రాంతాలను కలుపుతూ రాష్ట్రంలో టూరిజం హబ్ లు, సర్క్యూట్ లు ఏర్పాటుకు నాంది ● వైసీపీ హయాంలో పర్యాటక రంగం నిర్వీర్యం..● గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగం పూర్తిగా నిరాదరణకు గురైందని పేర్కొన్న మంత్రి కందుల దుర్గేష్**



**విశాఖపట్నం: ఆగస్టు 30:** :(వార్తా ప్రభ ప్రతినిధి)ఏడాది కాలంలో పర్యాటక రంగంలో దాదాపు 12,000 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా అనేక కట్టడాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం విశాఖపట్నం ఎంవీపీ కాలనీలోని అప్పుఘర్ వద్ద ఆధునికీకరణ పనులు పూర్తి చేసుకొని పర్యాటకుల సౌకర్యార్థం సిద్ధమైన హరిత హోటల్(యాత్రినివాస్) ను మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. యాత్రి నివాస్ లో జరిగిన పనులను, ఏసీ సూట్, ఏసీ డీలక్స్, ఏసీ ఎగ్జిక్యూటివ్ రూమ్‌లు, మీటింగ్ హాల్ ను, బార్ అండ్ రెస్టారెంట్ ను పరిశీలించారు. పర్యాటక శాఖ అధికారులు, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి దుర్గేష్ మాట్లాడారు. అంతకుముందు ఆర్కే బీచ్ దగ్గర టూరిజం సీఆర్ వో కౌంటర్ ను మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. తద్వారా పర్యాటకులు ఆర్కే బీచ్ నుండి తొట్లకొండ వరకు ప్రయాణించే హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సుల టికెట్లు బుకింగ్ చేసుకోవచ్చన్నారు. అనంతరం సెప్టెంబర్ 5–7 వరకు జరగనున్న వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ – 2025 బ్రోచర్ ను మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏపీటీడీసీ పరిధిలోని హోటళ్లు, రిసార్ట్స్ లలో సరైన వసతి సౌకర్యాలు ఉండేలా మరింత ఆధునికీకరించి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. అంతేగాక కొన్ని పర్యాటక ప్రాంతాలను కలుపుతూ టూరిజం హబ్, టూరిజం సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ విధానంలో పర్యాటకాభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పటికే చాలా మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారని ఈ క్రమంలో అనేక సంస్థలకు ఆహ్వానం పలికామన్నారు. తద్వారా పర్యాటకులు రెండు మూడు రోజులు పర్యాటక ప్రాంతాల్లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యాటకుల తాకిడి పెరుగుతున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం అత్యాధునిక సౌకర్యాలతో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ(ఏపీటీడీసీ) ఆధ్వర్యంలో విశాఖ నగర సమీపాన విశాలమైన ప్రాంతంలో 41 రూమ్స్ తో పాటు బార్ అండ్ రెస్టారెంట్, మీటింగ్ హాల్ తో ఉన్న హరిత హోటల్ (యాత్రి నివాస్) ను రూ. 13.5 కోట్లతో ఆధునికీకరించామన్నారు. యాత్రినివాస్ ను హరిత రిసార్ట్స్ గా ఆధునికీకరించడం ద్వారా పర్యాటకులను మరింత ఆకర్షించవచ్చని భావిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఆధునికీకరించిన యాత్రినివాస్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు మంత్రి కందుల దుర్గేష్. బీచ్ రోడ్డులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా వీటిని నిర్మించామన్నారు. ఇవి ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని భావిస్తున్నామన్నారు. యాత్రి నివాస్ పై గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆధునికీకరించిందన్నారు. తద్వారా యాత్రికులను ఆకట్టుకుంటున్నామన్నారు. 5 స్టార్ హోటల్ మాదిరి కట్టే పరిస్థితిలో ప్రభుత్వం దగ్గర డబ్బు లేనందున పీపీపీ విధానంలో ఇన్వెస్టర్లను ఆహ్వానించామన్నారు. ల్యాండ్ పార్సల్ ఇస్తే భారీ హోటల్లు నిర్మిస్తామని పలువురు ముందుకొస్తున్నారన్నారు. టైడా, జంగిల్ బెల్స్ ను ప్రత్యక్షంగా సందర్శించిన అనంతరం గత ప్రభుత్వం సరైన దృష్టి పెట్టని కారణంగా అక్కడ చెక్కతో చేసిన నిర్మాణాలు పడిపోతుండటం గమనించామన్నారు. గడిచిన ఐదేళ్లలో ఆ ప్రాంతం నాశనమైందన్నారు. ప్రస్తుతం టైడా జంగిల్స్ బెల్స్ ను అటవీ, పర్యాటక శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయన్నారు. టైడాలో అటవీ శాఖ తమకు కూడా రెవెన్యూలో భాగం ఉండాలన్న ప్రతిపాదనతో ఆధునికీకరణ అంశం ఆలస్యమైందన్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబునాయుడు అటవీ, పర్యాటక, దేవాదాయ, జలవనరుల శాఖలతో కూడిన సబ్ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ఈ నేపథ్యంలో ఆయా శాఖలతో వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించుకొని ముందుకు వెళ్తున్నామన్నారు. ఇప్పటికే టైడా విషయమై అటవీ శాఖ మంత్రిగా ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో చర్చించామని, తమకు రెవెన్యూ అవసరం లేదని పర్యాటక శాఖను అభివృద్ధి చేయమని సూచించారని స్పష్టం చేశారు. ఈ క్రమంలో టైడా ఆధునికీకరణ పనులు వేగవంతం చేశామన్నారు.గతంలో ఈ తరహా సమన్వయం లేకపోవడం వల్ల 23 కాటేజీలు కాస్త 10కి పడిపోయాయన్నారు. నిర్మాణాల ప్రక్రియకు కొంత సమయం పడుతుండటంతో ఈలోపు మిగతా సమస్యలు పరిష్కరించుకున్నామన్నారు.ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని సాంకేతిక అంశాలతో పాటు పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నకు సమాధానంగా పర్యాటక పునరుద్ధరణ ప్రాజెక్టులకై కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్ జెడ్) అనుమతులకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వంతో ఈ అంశంపై మాట్లాడుతామన్నారు.ఏపీ పర్యాటక రంగం అనగానే ముందుగా విశాఖపట్టణం గుర్తొస్తుందని మంత్రి దుర్గేష్ అన్నారు. విశాఖకు వచ్చే పర్యాటకుడు అరకువ్యాలీ, సింహాచలం, అరసవల్లి, స్థానికంగా ఉండే ప్రాంతాలు చూసేలా సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్థానికంగా స్టార్ హోటళ్ల ఏర్పాటు కోసం ఇప్పటికే ఒబెరాయ్, మేఫేర్, ఐఆర్ సీటీసీలతో ఎంవోయూలు కుదుర్చుకున్నామని వెల్లడించారు. నోవాటెల్ తదితర హోటళ్లు మరింత అభివృద్ధికి ముందుకు వస్తున్నాయన్నారు. విశాఖలో అరకువ్యాలీ లాంటి కనువిందైన ప్రాంతాలున్నాయని తెలిపారు.టూరిజం ప్రాజెక్టులో భాగంగా పర్యాటకులను ఆకట్టుకునేలా విశాఖ బీచ్ రోడ్డులో నడిపే రెండు హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. 14 టూరిస్ట్ పాయింట్లు పర్యాటకులు సందర్శించేలా ప్రణాళిక చేశామన్నారు. మొదట్లో రూ. 500 టికెట్ ధర ఉండాలని నిర్ణయించామన్నారు. కానీ సీఎం చంద్రబాబునాయుడు పెద్దలకు రూ. 250, చిన్న పిల్లలకు రూ. 100 టికెట్ ధర ఉంచాలని ఆదేశించారన్నారు.

# మాగంటి గోపీనాథ్ అకాల మరణం పట్ల శాసనసభ తీవ్ర సంతాపం



**హైదరాబాద్ ఆగస్టు 30:** :(వార్తా ప్రభ ప్రతినిధి) జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు మాగంటి గోపీనాథ్ అకాల మరణం పట్ల శాసనసభ తీవ్ర సంతాపం ప్రకటించింది. మాగంటి గోపీనాథ్ గారి మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెడుతూ ప్రజలకు వారందించిన సేవలు, వారితో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని స్మరించుకున్నారు. సౌమ్యుడు, మితభాషి, ప్రజలతో వారికున్న సత్సంబంధాల వల్లే మూడుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. 2014 నేను రెండోసారి ఎమ్మెల్యేగా, మాగంటి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంలో శాసనసభలో వారితో కలిసి పని చేశాం. రాజకీయ విధానాల్లో మార్పు వచ్చినప్పటికీ వ్యక్తిగత మిత్రుత్వం, వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు లేదు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. 1983 లో ఎన్ టీ రామారావు ప్రారంభించిన తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. 1985 నుంచి 95 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా, ఎన్టీఆర్ కి విశ్వాస పాత్రుడిగా పనిచేశారు. హైదరాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సభ్యుడిగా, వినియోగదారుల ఫోరం సభ్యుడిగా సేవలు అందించడమే కాకుండా, సినీ నిర్మాతగా కూడా రాణించారు. 2014, 2018, 2023 మూడు సార్లు హ్యాట్రిక్ సాధించిన అతి తక్కువ మంది శాసనసభ్యుల్లో గోపీనాథ్ ఒకరు. జూన్ 8 న గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని దుఃఖాన్ని మిగిల్చింది. నగర ప్రజలకు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు తీరని లోటు. శాసనసభ వారి కుటుంబానికి అండగా నిలబడుతుంది. గోపీనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని ముఖ్యమంత్రి సంతాప తీర్మానంలో పేర్కొన్నారు.

# తెలుగు -సంస్కృత అకాడమీ చైర్మన్ గా విల్సన్



**విజయవాడ ఆగస్టు 30:** :(వార్తా ప్రభ ప్రతినిధి)తెలుగు –సంస్కృత అకాడమీ చైర్మన్ గా ఆర్. డి. విల్సన్ ఏ శరత్ చంద్ర ని నియమాకం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 156 విడుదల చేసింది. విల్సన్ బీజేపీ అధికార ప్రతినిధి గానూ,గతం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గా పని చేశారు. దశాబ్దకాలం పైగా బీజేపీ కి సేవలు అందించారు. అంతకు ముందు ఆయన కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉమ్మడి రాష్ట్రములో ఎస్. సి కార్పొరేషన్ చైర్మన్ గా పని చేశారు.విల్సన్ ఉన్నత విద్యావంతుడు. ఈనాడు, ఆంధ్ర జ్యోతి లో ఏడేళ్లు పని చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా 9 ఏళ్ళు పని చేసి తన ఉద్యోగం కి రాజీనామా చేసి రాజకీయ రంగ ప్రవేశం చేశారు.సృజన శీలి శరత్ చంద్ర కలం పేరుతో నాలుగు వందలకు పైగా కథలు,20 పైగా నవలలు రాసారు. ప్రస్తుతం ఉషా సాహితీ పత్రిక లకు సంపాదకులు గా వ్యవహరిస్తున్నారు.తానా సభల్లోనూ, అంతర్జాతీయ తెలుగు మహాసభల్లోనూ వక్త గా పాల్గొని తన బాణీ వినిపించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తనని నమ్మి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడి కి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి,జనసేన నేత పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు.తెలుగు భాషా వికాసం కొరకు కృషి చేస్తాను అన్నారు.

# రేపు బుడమేరు ముంపు బాధితులకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ

**విజయవాడ: ఆగస్టు 30:** :(వార్తా ప్రభ ప్రతినిధి)గత సంవత్సరం బుడమేరు ముంపు బాధితులకు మద్దతుగా – ప్రభుత్వ వైఫల్యానికి వ్యతిరేకం గా ఆదివారం సాయంత్రం 5.30గంటలకు ఆంధ్రప్రభ కాలనీ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన కార్యక్రమము నిర్వహిస్తున్నామని మాజీ శాసనసభ్యులు, సెంట్రల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మల్లాది విష్ణు నేడు ఓ ప్రకటనలో తెలిపారు.ఒక రాష్ట్ర ప్రభుత్వం ఇంతలా విఫలం కావడం చరిత్రలో ఎప్పుడూ చూడలేదని, వినలేదని ఎద్దేవ చేశారు.ప్రజలను ఇలా ముంచేసిన ప్రభుత్వం కూడా గతంలో ఎప్పుడూ కూడా చూసి ఉండమని, మొత్తం వ్యవస్థలే నిర్వీర్యం అయ్యిపోయాయని చెప్పారు.ప్రభుత్వం ఏర్పడిన 3నెలలలోనే ప్రజలను కాపాడాల్సిన వ్యవస్థలన్నీ కుప్పకూలిపోవడం మనం కళ్లారా చూసామన్నారు.గత సంవత్సరం ఆగస్టు 28న బుధవారం బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడుతుందని దీని వల్ల రానున్న రెండు,మూడు రోజుల్లో అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, అలాగే 29న గురువారం అల్పపీడనం వాయుగుండం గా మారిందని, అతి భారీ వర్షాలు కూడా కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసి చెప్పిందని గుర్తుచేశారు. వాతావరణ శాఖ చెప్పినట్లుగానే 29వ రోజు గురువారం నుంచి రాష్ట్రంలో ఏకధాటిగా వర్షం పడుతూనే ఉందని చెప్పారు.ఎక్కడ ఎంతెంత వర్షం కురుస్తుందో ప్రభుత్వానికి ఆ డేటా అందుబాటులో ఉంటుందని, మరి ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎందుకు ముందస్తు చర్యలు తీసుకోలేకపోయారో చెప్పాలని, విజయవాడలో బుడమేరు వల్ల ఎఫెక్ట్ అయిన బాధిత ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలని వైయస్సార్ పార్టీ డిమాండ్ చేస్తుందని చెప్పారు. ఈ సంవత్సర కాలంలో బుడమేరు ముంపు సందర్భంలో ప్రభుత్వం నుంచి అనేక హామీలు కురిపించడం జరిగిందని, ఆ హామీలు ఎక్కడ కూడా అమలు అయినటువంటి దాఖలాలు లేవని విమర్శించారు. గత సంవత్సరంలో ఆటోలు, బళ్ళు, ఇల్లు, అన్ని సామానులు, యావత్తు జనాలందరూ మునిగి పోయి, అల్లాడిపోయి అతలాకుతమైపోయిన పరిస్థితి మనం చూశామని చెప్పారు.కాబట్టి బుడమేరు బాధితులు ఆదుకోవడంలో ప్రభుత్వం ముందుచూపు లేకపోవడం, ప్రభుత్వ వైఫల్యము, శ్రద్ధ లేకపోవడం అసమర్థత, స్పష్టంగా మనకు కనబడుతుందని చెప్పారు. ఇరిగేషన్ శాఖ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం, పూర్తిగా వైఫల్యం చెందారు కాబట్టి ప్రజలను రక్షించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారన్నారు. ఇప్పటికీ కూడా ఏ చిన్న వర్షం పడినా కూడా సింగినగర్ చుట్టూ పక్కల ప్రాంతాలన్నీ ప్రజలందరూ కూడా భయాందోళనలకు గురవుతున్నారని, దీని నుంచి రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని చెప్పారు. బుడమేరును ప్రక్షాళన చేస్తామని, బుడమేరును ఆధునికరిస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం సంవత్సర కాలంగా బుడమేరు బాధిత ప్రజలను పట్టించుకోక పోవడం వల్ల దీనికి నిరసనగా రేపు సాయంత్రం 5.30గంటలకు కొవ్వొత్తుల ప్రదర్శన కార్యక్రమము నిర్వహిస్తున్నామని చెప్పారు.కావున నియోజకవర్గ కార్పొరేటర్లు, వివిధ హోదా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా వారు కోరారు.

# కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

**ముఖ్య కార్యకర్తలతో రేగా - వనమా పిలుపు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 30:** :(వార్తా ప్రభ ప్రతినిధి)కొత్తగూడెం, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెప్టెంబర్ 10,11 న రెండు రోజుల పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్నారనీ, ఈ పర్యటన ను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు రెగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రేగ కాంతారావు వనమా వెంకటేశ్వర రావు అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు కార్యకర్తలు చేపట్టాల్సిన పనులను, అభిప్రాయాలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు తమ అభిప్రాయాలను నిక్కచ్చిగా తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించాలని, పార్టీ టికెట్ పై గెలిచి తన వ్యక్తిగత అవసరాల కోసం పార్టీ మారిన వారిని మళ్ళీ తీసుకోవద్దని సూచించారు. పార్టీ కోసం పని చేస్తున్న వారిని గుర్తించి వారికి భరోసా నిచ్చే విధంగా తోడ్పాటునందించాలని కోరారు. కేటీఆర్ పర్యటన వల్ల పార్టీ బలోపేతం కావడంతో పాటు కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని వారు అన్నారు. పార్టీ బలోపేతం కోసం అధిష్టానం సూచనలతో కమిటీ లను నియమిస్తామని, ఎవరు ఆ ధైర్య పడాల్సిన పని లేదని ప్రతీ కార్యకర్తను తాము గుర్తించుకొని అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ శ్రీమతి కాపు సీతా మహా లక్ష్మి , మాజీ వార్డు కౌన్సిలర్లు, ఉద్యమకారులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు 3శాతం స్పోర్ట్స్ కోటా

**మహిళా క్రికెటర్ల విజయాలు స్ఫూర్తిదాయకం**
**రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ప్రణాళికలు**
**తల్లిదండ్రుల మైండ్ సెట్ లో మార్పు రావాలి**
**భారత మహిళా జట్టు క్రీడాకారిణులతో మంత్రి లోకేష్ ముఖాముఖి**



**విశాఖపట్నం: ఆగస్టు 30:** :(వార్తా ప్రభ ప్రతినిధి) రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికే 3శాతం స్పోర్ట్స్ కోటా అమలు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. బ్రేకింగ్ బౌండరీస్ విత్ నారా లోకేష్ పేరిట భారత మహిళా క్రికెటర్లతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... క్రీడలను ప్రోత్సహించడంలో చంద్రబాబునాయుడు గారికి ప్రత్యేకమైన చరిత్ర ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో ఆఫ్రో ఏషియన్ గేమ్స్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు, అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా గ్రామాన్ని కూడా ఆయన నిర్మించారు. ఆంధ్రప్రదేశ్ లో రాబోయే పదేళ్లలో క్రీడల అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించాం. గ్రాస్ రూట్ లెవల్ లో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. అయితే క్రీడల్లో బాలికలను ప్రోత్సహించే విషయంలో తల్లిదండ్రుల మైండ్ సెట్ లో మార్పు రావాల్సి ఉంది.ఇప్పటికిప్పుడు క్రీడలను అభివృద్ధి చేయడానికి మౌలిక సదుపాయాలు, ప్లేగ్రౌండ్ల కొరత ఉంది. రాష్ట్రంలో 43వేల పాఠశాలలు ఉన్నా తగినంతమంది పిఇటిలు లేరు. ఈ పరిస్థితుల్లో ఒక్కసారిగా క్రీడారంగాన్ని మార్చడం కష్టతరమైన పని అని అన్నారు. విభిన్న నేపథ్యాల నుంచి వచ్చి ఈస్థాయికి ఎదిగిన మీ ప్రయాణం అంత తేలికైనది కాదు, చాలా కాలం పాటు మహిళల క్రికెట్‌ను పురుషుల ఆటకు సబ్ సెక్టార్ గా మాత్రమే చూసేవారు. మీకు సరిపడా మీడియా కవరేజ్, సదుపాయాల కొరత, ప్రోత్సహా లేమి వంటి ఎన్నో సమస్యలను మహిళా క్రికెటర్లు ఎదుర్కొన్నారు. అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మీ అసమాన ప్రతిభతో భారత క్రీడాభిమానులు తలెత్తుకునేలా చేశారని కొనియాడారు. గత వరల్డ్ కప్‌లలో మీ ప్రదర్శన అద్భుతంగా ఉంది, మీ మ్యాచులకు గు అభిమానులు హర్షధ్వానాలతో మద్దతు తెలిపారు. ఈసారి కూడా మీ ప్రదర్శన మరింత మెరుగ్గా ఉంటుందని భావిస్తున్నా. మీరు పొందిన ఆసియా గేమ్స్ బంగారు పతకం (2022), %×జజ% అండర్–19 మహిళల టీ20 కప్ (2025), ఏడుసార్లు ఆసియా కప్ విజయం ం అద్భుతమైన విజయాలు మాత్రమే కాదు, అవి మీలో దాగి ఉన్న అద్వితీయమైన శక్తికి నిదర్శనం. లింగ అసమానతలను తొలగించేందుకు బిసిసిఐ చొరవ అభినందనీయం. %దీజజ×% మహిళా క్రికెటర్లకు పురుషులతో సమానంగా మ్యాచ్ ఫీజు, సమాన వేతన విధానాన్ని తీసుకువచ్చినందుకు అభినందనలు. జెండర్ తో సంబంధం లేకుండా క్రికెటర్లను ప్రోత్సహించడంలో ఇదో కీలకమైన పరిణామం. అయితే ఇది ఆరంభం మాత్రమే. ప్రాథమిక స్థాయిలో సదుపాయాల మెరుగుదల, మహిళల క్రీడలకు ప్రోత్సహం కల్పిస్తేనే బాలికల క్రీడాకలలు నెరవేరతాయి. మేము మహిళా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు స్కాలర్‌షిప్‌లు, వార్షిక కోచింగ్ క్యాంప్‌లు, హాస్టల్ వసతి వంటి క్రియాశీలమైన కార్యక్రమాలు చేపట్టాం. దీనివల్ల ప్రతిభ గల క్రీడాకారిణులకు ఉద్యోగ, విద్యా అవకాశాలు మరింత మెరుగవుతాయి. క్రీడాకారిణులకు ప్రయాణ భత్యం, పారా–అథ్లెట్లు, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించడం ద్వారా అవకాశాలను మరింత విస్తరిస్తామని లోకేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహిళా క్రీడాకారిణులు రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి పలు సూచనలు చేశారు.టోర్నమెంట్లలో పాల్గొనే మహిళా క్రీడాకారులకు సులభతరమైన ప్రత్యేక పాఠ్యాంశాలు రూపొందించాలి. ఇంటర్ స్కూల్ నుంచి జాతీయస్థాయి వరకు క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ఎకో సిస్టమ్ కల్పించాలి.

# పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పరిటాల రవి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- అనంతపురం జిల్లాకు రవి చేసిన సేవలు శ్లాఘనీయం
- బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే రవన్న లక్ష్యం
- పేదల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు
- పెనుకొండలో పరిటాల రవి కాంస్య విగ్రహం ఆవిష్కరణ
- సొంత నిధులతో పరిటాల విగ్రహం ఏర్పాటు చేసిన మంత్రి సవిత
- భారీగా తరలొచ్చిన పరిటాల రవి కుటుంబ సభ్యులు, అభిమానులు, టీడీపీ శ్రేణులు





**పెనుకొండ/శ్రీసత్యసాయి,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పరిటాల రవీంద్ర(పరిటాల రవి) తన జీవితాన్ని త్యాగం చేశారని, పేదల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. పేదల కోసం, వెనుకబడిన అనంతపురం జిల్లా అభివృద్ధి కోసం పరిటాల రవి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి భావితరాలకు తెలియజేయాలన్న సంకల్పంతో పరిటాల రవి కాంస్య విగ్రహం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరిటాల రవి జయంతి సందర్భంగా శనివారం పెనుకొండ పట్టణంలోని దర్గా సర్కిల్ లో ఆయన కాంస్య విగ్రహాన్ని మంత్రి సవిత ఏర్పాటు చేసి, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరిటాల రవి సతీమణి, ఎమ్మెల్యే పరిటాల సునీత, తనయుడు శ్రీరామ్, ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యేలు సురేంద్ర బాబు, ఎమ్మెస్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అన్న ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. ఆయన బాటలో నడిచిన పరిటాల రవి పేదల బాగు కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. వెనుకబడిన అనంతపురం జిల్లా అభివృద్ధి కోసం రవన్న చేసిన సేవలు మరువలేనివన్నారు. పరిటాల రవి బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. పేదల గుండెల్లో రవన్న చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. సమ సమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలు భావి తరాలకు తెలియజేయాలన్న సంకల్పంతో పెనుకొండలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆ మహనీయుడి కాంస్య విగ్రహం ఏర్పాటుతో తన జీవితం ధన్యమైందన్నారు. తన కుటుంబానికి, పరిటాల రవి కుటుంబానికి సత్సంబంధాలున్నాయన్నారు. తన రాజకీయ అరంగేట్రం రవన్న సూచన, స్ఫూర్తితోనే జరిగిందన్నారు. పరిటాల రవి చూపిన దారిలోనే ఆయన సతీమణి, ఎమ్మెల్యే సునీత, తనయు శ్రీరామ్ పనిచేస్తూ, పేదల అభ్యున్నతి కోసం రేయింబవళ్లు కృషి చేస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు.

**మంత్రి సవిత ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..** అంతకుముందు పట్టణంలోని ఓ పెట్రోల్ బంక్ నుంచి మంత్రి సవిత ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ దర్గా సర్కిల్ వరకు సాగింది. ర్యాలీలో పరిటాల రవి సతీమణి, ఎమ్మెల్యే సునీత, ఎమ్మెల్యే సురేంద్ర బాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలొచ్చారు. జోహార్ రవన్న అంటూ కార్యకర్తల చేసిన నినాదాలతో పెనుకొండ మార్మోగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, పలువురు ప్రజాప్రతినిధులు, పరిటాల రవి అభిమానులు, కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి..

## -కృష్ణాజిల్లా న్యాయమూర్తి శ్రీ గుట్టల గోపి

- ఈనెల 13న జరగనున్న నేషనల్ మెగా లోక్అదాలత్ నిర్వహణపై పోలీసు అధికారులు, న్యాయవాదులతో రివ్యూ సమావేశం నిర్వహించిన జిల్లా న్యాయమూర్తి గోపి





**గుడివాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** కేసుల పరిష్కారంలో న్యాయవాదులు, పోలీసు అధికారులు, కక్షిదారులు ఇలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనీ కృష్ణాజిల్లా న్యాయమూర్తి శ్రీ గుట్టల గోపి గారు సూచించారు. శనివారం సాయంత్రం స్థానిక ఏలూరు రోడ్ లోని కోర్టు భవనాల సముదాయంలోని సమావేశ హాలులో ఈనెల 13న నిర్వహించనున్న నేషనల్ మెగా లోక్ అదాలత్ నిర్వహణపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి గోపి మాట్లాడుతూ ఇటీవల రోజులలో లోక్ అదాలత్‌లపై కక్షిదారులకు అవగాహన పెంపొందడం హర్షణీయమన్నారు. ఈ క్రమంలో అడ్వకేట్లు నష్టపోతున్నామనీ భావించకుండ వ్యవస్థలో మార్పులతో కలిసిరావలనీ కోరారు. మెగా లోక్ అదాలత్‌ల నిర్వహణ నిరంతర ప్రక్రియని.. ప్రతి ఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలన్నారు. కక్షిదారులకు లోక్ అదాలత్‌లపై పాజిటవ్ ధృక్పథం కల్పించడం గమనార్హం అని కొనియాడారు. దేశ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో మరియు మండల స్థాయిలల్లో సేవాధికార కమిటీలు విశేషకృషి చేస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో కృష్ణాజిల్లా లీగల్ సర్వీసెస్ కమిటీ సెక్రటరీ శ్రీ కె.వి. రామకృష్ణయ్య, పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ యస్. సుబ్రహ్మణ్యం గారు, సీనియర్ సివిల్ జడ్జి శ్రీ యస్. వాసుదేవ్, జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి పి. గాయత్రి గారు, అడిషనల్ జ్యుడిషయల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ మిస్ డి. అరుంధతి గారు, గుడివాడ డిఎస్పీ ధీరజ్ వినీల్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మలచర్ల శ్రీనివాసులు, డివిజన్ లోని పోలీసు అధికారులు, మీడియేటర్లు మరియు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

**పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి 'మీడియేషన్ ఫర్ ది నేషన్' క్యాంపైన్.. :** దేశవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలనే ఉద్దేశంతో సుప్రీం కోర్టు మీడియేషన్, కన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీ ఆగస్టు 1నుండి నిర్వహిస్తున్న దేశవ్యాప్త మధ్యవర్తిత్వ క్యాంపైన్ ను సద్వినియోగం చేసుకోవాలని కృష్ణాజిల్లా న్యాయమూర్తి శ్రీ గుట్టల గోపి గారు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం స్థానిక కోర్టు భవన సముదాయంలో మీడియేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపి గారు మాట్లాడుతూ మీడియేషన్ ఫర్ ద నేషన్ క్యాంపైన్, లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ చేసుకుంటే ఇరుపక్షాలు విజయం సాధించినట్లే అన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులను పరిష్కరించేకునేందుకు సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఈ మీడియేషన్ ఫర్ ద నేషన్ క్యాంపైన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెలలో పరిష్కరించ దగ్గ కేసులను గుర్తించి, మధ్యవర్తిత్వం ద్వారా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకై శిక్షణ పొందిన విశ్రాంత న్యాయమూర్తులు, సమాజసేవకులు, న్యాయవాదులకు ఆయా కేసులను అప్పగించి, వారి మధ్యవర్తిత్వంలో పరిష్కారమైన కేసులకు కోర్టులో రాజీ మార్గంలో తీర్పు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# శ్రీ అంకమ్మ తల్లి వెండి తాపడం కు 50 వేల 116/ రూ. విరాళం అందచేత



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం,లో వున్న అంకమ్మ తల్లి వెండి తాపడం కు తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా, మధిర పట్టణంనకు చెందిన కొంక గురవయ్య, వెంకాయమ్మ దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని శ్రీ అంకమ్మ అమ్మవారి దేవాలయం వెండి తాపడం తయారుచేయు నిమిత్తం 51,116 రూపాయలు విరాళముగా ఆలయ ఇన్స్పెక్టర్లు బద్దుల కృష్ణమోహన్, టి శశికాపూర్లకు అందజేశారు వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు,తీర్థప్రసాదములు అందజేసినారు..

# 2025 వ సంవత్సరానికి ఐదోవ జత కార్నియాల సేకరణ



**గుడివాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** వాసవి క్లబ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో శనివారం తెల్లవారు జామున 2:15 ని॥లకు వత్తుమిల్లి లలిత కుమారి (71) సంవత్సరాలు వృద్ధాప్యంతో మరణించగా.. విషయం తెలుసుకున్న క్లబ్ సభ్యుడు కొప్పురావూరి రవీంద్ర మరియు తక్షణ మాజీ అధ్యక్షుడు చిట్టూరి కృష్ణ మోహన్ కుటుంబ సభ్యులకు నేత్ర దానం పై అవగాహన కల్పించి వారి అనుమతి తీసుకుని జిల్లా జాయింట్ సెక్రటరీ గాదె మోహన్ బాబుకి తెలియచేయగ వారు ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ మహేష్ ద్వారా కార్నియాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ వి ప్రసాద్ టెక్నీషియన్ మహేష్ మాట్లాడుతూ ఈ కార్నియాల ద్వారా మరో ఇరువురి జీవితాల్లో వెలుగు రాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు యమ్.జి.వి.వి. గుప్తా, కార్యదర్శి కొత్త వెంకట కుటుంబ రావు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రుల పందిరిలో అన్నదానం ప్రారంభించిన ఎస్ ఐ అర్జున్



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఎదురుగా ఉన్నటువంటి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద గణేష్ నవరాత్రులు పందిరి లో అన్నదాన కార్యక్రమాని ఎస్ ఐ అర్జున్ శుక్రవారం రాత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్ పి టీ సీ సభ్యులు, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గజ్జి కృష్ణ మూర్తి, తీగల మధు,భక్తులు, ఆలయ కమిటీ వారు,తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు,వేలాది భక్తులు అన్నదానాన్ని స్వీకరిస్తున్నారు..

# గుడివాడ మానవతా వారి అధ్వర్యంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**గుడివాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** శుక్రవారం సాయంత్రం స్థానిక మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ వారీ కార్యాలయం నందు ఉమ్మడి కృష్ణా జిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ నందమూరి జయలక్ష్మి గారు ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు జయంతి అనగా తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత రామ్మూర్తి పంతులుకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాంటిసోరి హైస్కూల్లో పనిచేస్తున్న తెలుగు పండిట్ అయిన కావూరి శ్రీధర్ దంపతులకు ఘనముగా శాలువా బొకే మరియు మెమోంటో అలాగే ప్రశంసపత్రంతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వక్తలు ప్రసంగిస్తూ.. మాంటిస్సోరి లో పనిచేస్తున్న మ్యాథమెటిక్స్ మాస్టారు సత్యనారాయణ పాల్గొని కూడ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి, సెక్రటరీ నందమూరి పద్మజ, చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, కోశాధికారి బచ్చు రాధాకృష్ణమూర్తి, జాయింట్ సెక్రటరీ చలువాది మోహనరావు మరియు కార్యవర్గ సభ్యులు సామి రామమోహనరావు, లక్ష్మయ్య మట్టుపల్లి బలరాం, ఉప్పలపాటి రాధా, శైలజా చౌదరి, నాగరాజు తదితరులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

# డీఎంఈ ఇన్చార్జిగా డాక్టర్ రఘునందన్

- ముఖ్యమంత్రి, వైద్యారోగ్య శాఖా మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన రఘునందన్



**అమరావతి,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) ఇంచార్జిగా డాక్టర్ జి. రఘునందన్(59) ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. ప్రస్తుత డీఎంఈ డాక్టర్ డియస్ ఎల్వి నరసింహం ఉద్యోగ విరమణ దృష్ట్యా ఈ నియాకం జరిగింది. డీఎంఈగా తనకు అవకాశాన్ని కల్పించిందినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు డాక్టర్ జి. రఘునందన్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం జిల్లా గుత్తి గ్రామానికి చెందిన డాక్టర్ రఘునందన్ ఆర్థోపెడిక్స్ వైద్యులు. కడప, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం, విజయవాడ బోధనాసుపత్రుల్లో వివిధ హెూదాల్లో విధులను నిర్వహించారు. ప్రస్తుతం డీఎంఈ కార్యాలయంలో అడిషనల్ డీఎంఈగా విధులు నిర్వహిస్తున్నారు.

# నాలుగో రోజుకు చేరుకున్న గణపతి నవరాత్ర మహోత్సవాలు..

## -శ్రీ వీర గణపతిగా దర్శనమిచ్చిన స్వామివారు.. ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు..





**గుడివాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** పట్టణంలో ప్రాముఖ్యత కలిగిన మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్ర మహోత్సవాలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. శనివారం శ్రీ వీర గణపతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం శివ జ్యోతి నృత్యాలయం కళాకారులు నిర్వహించిన కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవ వేడుకల్లో ఈవో యార్లగడ్డ వాసు, కమిటీ చైర్మన్ సాయన రాజేష్, సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

**బంటుమిల్లి రోడ్డులో రేపు చండీ హోమం.. :** గుడివాడ పట్టణ బంటుమిల్లి రోడ్డు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో వైభవపేతముగా నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవములు (ద్వితీయ వార్షికోత్సవం) శనివారానికి నాలుగు రోజుకు చేరుకున్నాయి. ఉదయం మరియు సాయంత్రం వేళల్లో పూజా కార్యక్రమము నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆర్యవైశ్య కృష్ణాజిల్లా అధ్యక్షుడు యక్కిలి మణిదీప్ మాట్లాడుతూ ముందుగా ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి మహోత్సములకు సహాకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు. నవరాత్ర ఉత్సవాలలో భాగంగా ఈనెల 31వ తేది ఆదివారం రోజున చండీ హోమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కావున ఈ హోమంలో పాల్గొనదలచిన భక్తులు సెల్ నెంబర్లు 9949901780, 9949808584 లను సంప్రదించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో యక్కలి మణిదీప్ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు కాళేపల్లి పవన్‌కుమార్, ముప్పిడి నాగరాజు, మండల బాలకృష్ణ, మండల మురళీ, అజయ్, వాసు, సంపత్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ తులాభారానికి తగ్గని ఆదరణ



**గుడివాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** ఎప్పటికి మరచిపోని కళారూపం శ్రీకృష్ణ, సత్యభామ, రుక్మిణిల నటన చతురం, పౌరణిక, పద్య నాటకాలను కూటమి ప్రభుత్వం ప్రోత్సహించడం అభినందనీయమని మాజీ కౌన్సిలర్ గోకరకొండ బలరామ్ అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక 35 వార్డులో జివిఆర్ స్ట్రీట్ లో గణపతి ఫ్రెండ్ సర్కిల్ ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రులను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, మరియు సంస్కృతి సమితి విజయవాడ వారి సౌజన్యంతో శ్రీ విమల నాట్యమండలి గుడివాడ వారిచే ఎస్.కోటేశ్వరి అధ్వర్యంలో శ్రీకృష్ణ తులాభారం పౌరణిక పద్య నాటకం ప్రదర్శించారు. ఈ నాటకంలో ప్రధాన పాత్రదారులు పుప్పాల రంగారావు, బి. నాగలక్ష్మి, గంధం రాజేశ్వరి, జి. శివాకుమారి, బి. శోభారాణి తదితరుల ప్రదర్శన ప్రేక్షకులను అలరించారు.

# జెఏసి జోన్ 26 ఆధ్వర్యంలో అన్నం పరబ్రహ్మ స్వరూపం 2025



**గుడివాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** జెసిఐ పూర్వ విద్యార్థుల క్లబ్ (జెఏసి) జోన్ 26 ఆధ్వర్యంలో జోన్ లెవెల్ ప్రాజెక్టుగా చేపట్టిన అన్నం పరబ్రహ్మ స్వరూపం 2025 కార్యక్రమమును తెలుగు భాషా దినోత్సవం ను పురస్కరించుకుని జెఏసి & జెసిఐ గుడివాడ ఆధ్వర్యంలో ఓల్డ్ టౌన్ నెంబర్ టు మున్సిపల్ పాఠశాల నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా తెలుగు భాషా వికాస సమితి సమన్వయకర్త సీనియర్ పాత్రికేయులు డిఆర్బి ప్రసాద్ విచ్చేసి ఈ కార్యక్రమం యొక్క వివరాలు తెలుసుకొని జేఏసీ సభ్యులను అభినందించి విద్యార్థులకు ఈ కార్యక్రమం యొక్క విశిష్టతను తెలియజేశారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన జేసీఐ గుడివాడ ఫాస్ట్ ప్రెసిడెంట్ జెసి రూప్ చంద్ జైన్ ఆహారం యొక్క విశిష్టతను, ఆహార వృధాను అరికట్టాలని తెలియజేయగా విశిష్ట అతిథిగా విచ్చేసిన జెసిఐ జోన్ 26 జడ్‌విపి జెసీ జిఎస్ఆర్ అరవింద్ విద్యార్థిని విద్యార్థుల చేత అన్నం పరబ్రహ్మ స్వరూపం ప్రతిజ్ఞను చేయించారు. ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో 110 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఐ గుడివాడ ప్రెసిడెంట్ జెసి లక్కీ జైన్, జోన్ డైరెక్టర్ ఉరిటి రామారావు, జేఏసీ జోన్ 26 రీజినల్ చైర్మన్ జెసి కే కిరణ్ కుమార్, జెసిఐ గుడివాడ వైస్ ప్రెసిడెంట్ జెసి అన్నం చిన్న వీరస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే డానియల్ తదితర ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ బృంద గాన పోటీలలో ప్రతిభ చాటిన విద్యావికాస్ విద్యార్థినీలు

**గుడివాడ,ఆగష్టు 30 (వార్తాప్రభ) :** భారత్ వికాస్ పరిషత్ గుడివాడ వారు నిర్వహించిన జాతీయ బృంద గాన పోటీలలో హిందీ భాషలో గానం చేసిన విద్యావికాస్ 9 మరియు 10వ తరగతి విద్యార్థినీలు తృతీయ స్థానం సాధించి మెమోంటోలు మరియు ప్రశంసా పత్రాలు పొందారు. విద్యావికాస్ పాఠశాల లో జరిగిన అభినందన కార్యక్రమం లో డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు, మరియు హైస్కూల్ హెడ్మాస్టర్ చాట్రగడ్డ నాగమల్లేశ్వర రావు, చిన్నారులకు మరియు తర్ఫిదు నిచ్చిన హిందీ టీచర్ షమీమున్నిసాకి అభినందనలు తెలియజేసారు. అలాగే చదువుతో పాటు ఇతర విషయాలలో కూడా విద్యావికాస్ విద్యార్థులు ముందంజలో ఉంటారని అన్నారు.



